JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక

కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 311 30 మంగళవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5



## లబ్ధిదారులందరికీ తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ కేటాయించాలి!

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్



జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ వద్ద అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలతో పెద్ద ఎత్తున దరఖాస్తులు సమర్పించారు. అనంతరం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో గత 20 సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక, కిరాయి ఇండ్లలో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్న పేదలు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భర్తను కోల్పోయి, పిల్లలను సాకుతూ అత్యంత దీన స్థితిలో బతుకులీడుస్తున్న వితంతువులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనర్హుల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలి:ఇటీవల కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుల్లో భారీ అక్రమాలు జరిగాయని బండారి శేఖర్ ఆరోపించారు. దాదాపు 100 మందికి పైగా అనర్హులకు, ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల అనుచరులకు ఎలాంటి అర్హత లేకపోయినా ఇండ్లను కేటాయించారని మండిపడ్డారు. రాజకీయ సిఫార్సులతో జరిగిన ఈ కేటాయింపులపై తక్షణమే ఉన్నత స్థాయి కమిటీతో సమగ్ర విచారణ జరిపించి, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు."అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందా? లేక లబ్ధిదారులను తీసుకొని మేమే ఇండ్లను ఆక్రమించాలా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అనర్హుల జాబితాను తొలగించి, నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేదల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేతతో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాగలి దున్ని విత్తనాలు చల్లిన మంత్రి పొన్నం ప్రభాకర్

జనసైన్యం సిటి



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని రైతులతో కలిసి దుక్కి దున్ని విత్తనాలు చల్లిన మంత్రి పొన్నం ప్రభాకర్..కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ లు , వివిధ గ్రామాల సర్పంచ్ లు , వ్యవసాయ అధికారులు..

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..రైతులందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు.తెలంగాణ లో సమృద్ధి వర్షాలు పడి రైతులతో పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ భూమాత ను ప్రార్థిస్తూ కూరెళ్ల గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది..మనం జరుపుకుంటున్న ఏరువాక పౌర్ణమి తెలంగాణ రైతాంగ సంస్కృతికి ప్రతీక రైతు కొత్త వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ, భూమాతకు, ప్రకృతికి నమస్కరించి మంచి పంటలు పండాలని కోరుకునే పవిత్రమైన రోజు ఇది.అన్నం పరబ్రహ్మ స్వరూపం అని మన పెద్దలు చెప్పారు. ఆ అన్నాన్ని పండించే రైతే ఈ దేశానికి వెన్నెముక. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది.తెలంగాణ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం సాగునీటి వసతుల మెరుగుదల, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది.ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులందరూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలి. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి. నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతి అనుకూల వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలి.ఈ పవిత్రమైన రోజున భూమాత ఆశీర్వాదంతో ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలి ..ఈ ఖరీఫ్ సీజన్‌లో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇస్తున్నాను.ఈరోజు ఏరువాక పౌర్ణమి వ్యవసాయ పనులు ప్రారంభించే రోజు.రాష్ట్రంలో సమృద్ధి వర్షాలు పడి పాడి పంటలు పండాలి ఆర్థికంగా మంచి రాబడి రావాలి .రైతే దేశానికి వెన్నెముక..రైతు సంక్షేమానికి ఈ సీజన్ లో అన్ని పంటలు క్రిమి కీటకాలు లేకుండా ఆర్థికంగా మంచి రాబడి వచ్చేలా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా.ఏరువాక వ్యవసాయ ప్రారంభ దినోత్సవ శుభాకాంక్షలు .రైతు దేశానికి వెన్నముఖ రైతు సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

## విద్యార్థులు మంచి మార్గంలో నడవాలి.. డ్రగ్స్ కు దూరంగా ఉండాలి..

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జనసైన్యం సిటి

యువత చదువుకునే సమయంలో డ్రగ్స్ జోలికి పోవద్దని, విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.

అంతర్జాతీయ మారక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైయ్యారు.

ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీరేవంత్ రెడ్డి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు."ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది" అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు బానిసైన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. అందువల్ల యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని మంత్రి కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు ఎలాంటి సంకోచం లేకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తదితరులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, "నషా ముక్త్ భారత్" పోస్టర్‌ను ఆవిష్కరించారు.



గుడిపాటి రమణారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



అశోక్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు



జైపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు

# బీజేపీ మంత్రిని రాజీనామా చేయమంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపమా?

**జనసైన్యం సిటి**



నీట్ (NEET) పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన లోక్ భవన్ ముట్టడి పిలుపు సందర్భంగా కరీంనగర్ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాశ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘం నిర్వహించే కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చే ప్రభుత్వం, ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు నిర్వహించే నిరసనలకు మాత్రం రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని విమర్శించారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు వైద్య విద్యలో ప్రవేశం కోసం నీట్ పరీక్ష రాశారని, రాజస్థాన్‌లో జరిగిన పేపర్ లీకేజీ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంతో కష్టపడి చదివి మంచి ర్యాంక్ సాధించి వైద్య విద్య అభ్యసించాలని కలలు కన్న విద్యార్థుల ఆశలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం సమర్థవంతంగా స్పందించకపోవడం, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుండా పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని ప్రకటించడం విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందన్నారు. గతంలో కూడా పేపర్ లీకేజీల కారణంగా విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనకు రాజకీయ, పరిపాలనా బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ డిమాండ్‌తో శాంతియుత నిరసన చేపట్టాలనుకున్న విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సరైన చర్య కాదని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, నీట్ పేపర్ లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని బాధ్యత వహించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ మరోసారి డిమాండ్ చేసింది.

# కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న హెలిప్యాడ్ పార్క్ అభివృద్ధి చేయండి

**జనసైన్యం సిటి**



మీతో తెలియజేయునది ఏమనగా గతంలో కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టరేట్ వెనక ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతంలో నగరపాలక సంస్థ ద్వారా 2005- 2006 ప్రాంతంలో శతాబ్ది పార్క్ పేరుతో నగర పాలక సంస్థ అభివృద్ధి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగింది. అప్పటినుండి కొత్త కలెక్టరేట్ నిర్మాణము ప్రారంభించే వరకు కూడా నగర ప్రజలు, పిల్లలు, మహిళలు, వృద్ధులు ఎంతో ఆహ్లాదకరంగా గడపడం వాకింగ్, యోగ తదితర వ్యాయామాలు చేయడం చేసేవారు. ఇది నగరం నడి మధ్యలో ఉండటం వల్ల ఎంతోమంది కి ఆహ్లాదకరంగా ఉపయోగపడేది. కొత్త కలెక్టరేట్ బిల్డింగ్ నిర్మాణ ప్రారంభం తర్వాత అట్టి పార్కును మూసి వేయడం జరిగింది. ఇప్పుడు నూతన కలెక్టరేట్ భవన నిర్మాణం తర్వాత మళ్లీ హెలిప్యాడ్ లు ఏర్పాటు చేస్తున్నారు కాబట్టి యధావిధిగా గతంలో లాగా ఏ విధంగా శతాబ్ది పార్క్ పేరుతో అందమైన వాకింగ్ ట్రాక్స్ ఫౌంటెన్, అందమైన గార్డెన్ మరియు అదేవిధంగా పిల్లలకు ఆడుకునే విధంగా ఆట స్థలం ఏర్పాట్లు చేశామో అదేవిధంగా తిరిగి ఆ ప్రాంతాన్ని ఇంకా సుందరంగా తీర్చిదిద్దడానికి నగర ప్రజల యొక్క ఆరోగ్యాన్ని నగర ప్రజల యొక్క అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ వాకింగ్ చేసుకునే విధంగా పిల్లలు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆడుకోవడానికి అణువుగా ఆ పార్కును నగర పాలక సంస్థ అభివృధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను. ఎందుకుఅంటే నగరంలో ఉన్న చాలా పార్కులు నగరపాలక సంస్థ ద్వారా అప్పుడు ఉన్నటువంటి జిల్లా కలెక్టర్ల సహకారంతో ప్రభుత్వ స్థలాల్లో జ్యోతిరావు పూలే మైదానంలో, ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఆహ్లాదకరమైన పార్కులను నగర పాలక సంస్థ ద్వారా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు హెలిప్యాడ్ గ్రౌండ్ అభివృధి ని నగరపాలక సంస్థకు అప్పగించినట్లయితే, నగరపాలక సంస్థ ద్వారా వెలిపాడ్ గ్రౌండ్ ను అభివృద్ధి చేసి నగర ప్రజలందరికీ అన్ని రకాలుగా అందుబాటులోకి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ.. ఈ విషయంలో మీరు సానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాను.

# గంగాదేవిపల్లెలో నూతన అంగన్వాడి భవనం ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జనసైన్యం సిటి**



గొల్లపల్లి మండలం గంగాదేవిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర వికాసానికి, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన మౌలిక వసతులు కల్పిస్తూ, ప్రతి చిన్నారికి మెరుగైన విద్య, పోషకాహారం, ఆరోగ్య సేవలు అందేలా కృషి చేస్తోందని పేర్కొన్నారు. నూతన అంగన్వాడి భవనం ద్వారా గ్రామంలోని చిన్నారులు, మహిళలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యూనిఫాం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.




సంపత్ కు జన్మదిన శుభాకాంక్షలు

# గ్రహశకలాలతో భూగ్రహానికి ప్రమాదం పొంచి ఉందా !

డాక్టర్ : మధుసూదన్ రెడ్డి బుర్ర

(30 జూన్ "ప్రపంచ లేదా అంతర్జాతీయ గ్రహశకలాల దినం" సందర్భంగా)




ఐరాస గుర్తింపు పొందిన "ప్రపంచ లేదా అంతర్జాతీయ గ్రహశకలాల దినం (వరల్డ్ ఆస్టిరాయిడ్ డే)" సందర్భంగా సామాన్య ప్రజలకు గ్రహశకలాలు, ఉల్కల పట్ల కనీస అవగాహన కలిగించడం, వాటి అధ్యయనం ద్వారా భూగ్రహ ఏర్పాటు, అంతరిక్ష అన్వేషణల గూర్చి పూర్తిగా తెలుసుకోవడం జరుగుతున్నది. 29 జూన్ 1908 రోజున సైబేరియన్ అటవీ ప్రాంతంలో గ్రహశకలం పేలి పోయి దాని భాగాలు 2,000 ఘనపు కిమీల దూరం భూమిపై పడిపోవడం జరిగింది. ఈ సంఘటనకు గుర్తుగా ప్రతి ఏట 30 జూన్‌న ఈ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. 2014లో ప్రారంభమైన ఈ దినోత్సవం, 2016లో ఐరాస గుర్తింపును పొంది, 2026లో 11వ ప్రపంచ గ్రహశకలాల దినం జరుపుకుంటున్నాం. ప్రపంచ గ్రహశకలాల దినం వేదికగా విద్యాలయాల్లో గ్రహశకలాల పట్ల అవగాహన పెంచడం, సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు నిర్వహించడం, రేపటి తరం దృష్టిని అంతరిక్ష శాస్త్రం వైపుకు మరల్చడం జరగాలి.

### గ్రహశకలాలు అంటే ఏమిటి !

సూర్యుని చుట్టు తిరిగే లోహ సంఘటనల కలిగిన శిలలను గ్రహశకలాలు అని పిలుస్తాం. సాధారణంగా గ్రహశకలాలు కుజుడు, బృహస్పతి గ్రహాల మధ్య చేరి సూర్యుడి చుట్టు కక్ష్యలో తిరుగుతాయి. కొన్ని సందర్భాల్లో భూగ్రహాన్ని కూడా తాకి విస్పోటనం కలిగించగల గ్రహశకలాల పట్ల కనీస పరిజ్ఞానంతో పాటు భూగ్రహాన్ని తాకే అవకాశాలను ముందస్తుగా తెలుసుకోవడంతో పాటు నష్ట నివారణకు మార్గాలను వెతకడం జరగాలి. గ్రహాలతో పోల్చితే గ్రహశకలాలు చిన్నవిగా, అసాధారణ ఆకృతుల్లో వాతావరణానికి దూరంగా ఉంటాయి. గ్రహశకలాల వ్యాసార్థం కొన్ని మీటర్ల నుంచి వందల కిమీల వరకు ఉంటుంది. అంతరిక్షంలో లెక్కలేనన్ని గ్రహశకలాలు ఉన్నాయి. కొని గ్రహశకలాలు భూమికి దగ్గరగా ఉండడంతో (నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్స్) వాటి గమనాన్ని శ్రద్ధగా గుమనిస్తూ, భూమికి ఢీకొనే ప్రమాదాలను పసిగట్టాలి. సౌర మండలం ఏర్పడిన సందర్భంగా గ్రహాల నుండి విడిపోయి గ్రహశకలాలు, ఉల్కలు లాంటివి ఏర్పడి ఉంటాయని వివరించబడింది. రసాయన పదార్థాలను బట్టి గ్రహశకలాలను సి-టైప్, ఎస్-టైప్, ఎం-టైప్ అని వర్గీకరించారు.

గ్రహశకలాల అధ్యయనంతో భూమికి జరిగే ప్రమాదాలను పసిగట్టడంతో పాటు వాటితో ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా అని పరిశోధనలు కొనసాగించడం జరుగుతున్నది. గ్రహశకలాలతో పోల్చితే చాలా తక్కువ పరిమాణంలో ఉంటూ, గ్రహశకలాల నుంచి విడిపోయిన శిలలను ఉల్కలు లేదా మెటీరాయిడ్స్ అని పిలుస్తాం. నేడు ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష భారీ ఆకారాల పట్ల లోతైన పరిశోధనలు కొనసాగాలి, మానవ సంక్షేమానికి అవి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలుసుకోవాలి.

# ప్రభుత్వ పాఠశాలపై పెరుగుతున్న విశ్వాసం



**జనసైన్యం సిటి**

వేంసూరు మండలంలోని రామన్నపాలెం ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో సోమవారం 28 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి చేరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల పట్ల ఆకర్షితులైన గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు.

గ్రామ సర్పంచ్ శ్రీమతి జుంజునూరి కృష్ణకుమారి వరప్రసాద్ తన కుమార్తె కుమారుడు చస్మిత. రేవంత్. ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యపై తన విశ్వాసాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చలంచర్ల వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ శంకర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాసు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ రాకతో కెమెరా అంతరించే ప్రమాదంలో పడింది



**జనసైన్యం సిటి**

ప్రతి ఒక్కరు చేతులో ఉన్న స్మార్ట్ ఫోన్‌లో కెమెరా దాగి ఉండడంతో సంప్రదాయ కెమెరా ఉనికి ప్రమాదంలో పడుతోందని, రానున్న రోజుల్లో పూర్వపు కెమెరా అంతరించే అంచున ఉన్నదని ప్రముఖ రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ రోజు లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, శాతవాహన లయన్స్ క్లబ్ సంయుక్తంగా కరీంనగర్‌లో నిర్వహించిన ఒక ప్రత్యేక జాతీయ కెమెరా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన మాట్లాడుతూ నాటి కెమెరా తీసిన ఒక్క ఫోటో ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉండేదని, కెమెరా తీసిన చిన్నప్పటి ఫోటోలు నేడు మన ఆపాత జ్ఞాపకాలను గుర్తు చేస్తున్నదని అన్నారు. కెమెరా ను తమ శరీరంలో ఒక అంగంగా భావించి జీవనోపాధి పొందే కెమెరామెన్లకు నేడు క్రమంగా గుర్తింపు తగ్గిపోతోందని విచారం వ్యక్తంచేస్తున్నారు. కొందరు కెమెరామెన్లు తమ ఫోటోగ్రఫీ నైపుణ్యంతో తమ కుటుంబాలను పోషించుకోవడం చూస్తున్నాం. ఈ సందర్భంగా గత మూడు దశాబ్దాలుగా కెమెరాను పట్టుకొని జీవనోపాధిని పొందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు కట్ట జయకృష్ణ, రఘులను సన్మానించి జాతీయ కెమెరా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంజనీరింగ్ బీ-కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేయాలి.




**జనసైన్యం సిటి**

సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్, మాసబ్ ట్యాంక్ ఉన్నత విద్యామండలి కార్యాలయం ముందు ఇంజనీరింగ్ బి కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలనీ ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి అసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజుల దోపిడి చేస్తున్నాయని , ఇంజనీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చారని యాజమాన్యకోట సీట్లను లక్షలాది రూపాయలకు అమ్ముకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్నాయని, డిమాండ్ ఉన్న కోర్సు సీట్లకు ఇష్టానుసారంగా భారిగా ఫీజులు పెంచుతున్నారని, సీట్లను బ్లాక్ లో పెడుతూ మెరిట్ విద్యార్థులకు ఇవ్వకుండా లక్షల రూపాయల ఫీజులు కట్టేవారికి సీట్లు ఇస్తున్నారని కొన్ని కోర్సులకు విఫరీతమైన డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆ సీట్లకు అడ్మీషన్ల కొరత సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు రాబడుతున్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య పేదవారికి అందే అవకాశం లేకుండా పోతుందని ఇంజనీరింగ్ కళాశాలలు యాజమాన్య సీట్ల భర్తీలో భారీగా అక్రమాలు చేస్తున్నాయని అనేక ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని అధికారులు తనిఖీలకు వెళ్ళే సమయంలోనే విద్యార్హత కలిగిన టీచింగ్ సిబ్బందిని తాత్కాలికంగా నియమించుకుంటూ, లేని సౌకర్యాలను ఉన్నట్టుగా చూపిస్తున్నారని, తనిఖీల అనంతరం విద్యార్హత లేనివారితో కళాశాలలు నిర్వాహణ చేస్తూ, పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడీనీ నియంత్రించాలని, కొన్ని కళాశాలలు టిఏఎఫ్ఆర్సి నిర్ణయించిన ఫీజుల కంటే అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, అనేక కళాశాలలు విద్యార్థులను వారి తల్లితండ్రులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా బౌన్సర్లను పెట్టుకొని ఫీజులపై ప్రశ్నిస్తే దాడులు చేయిస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల దోపిడీ పై ఉక్కుపాదం మోపాలని , యాజమాన్య సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకుంటున్న కళాశాలలపై ఏసిబి,ఐటి దాడులు నిర్వహించాలని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.లి ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రఘురాం నాయక్, గ్యార నరేష్, రెహమాన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏండి అన్వర్, అనిల్, దత్తురెడ్డి,ఆకాష్ నాయక్,శాంతి కుమార్,లెనిన్, హరీష్ నాయకులు అశ్వన్, యశ్వంత్, చట్ల సమ్మయ్య,రాహుల్,లోకేష్,వినోద్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది : నెటిజనులారా జాగ్రత్త

## (జూన్ 30న "ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవం" సందర్భంగా)

ఆచార్య : మధుసూధన్ రెడ్డి బుర్ర

సోషల్ మీడియా నేటి కనీస అవసరం అయ్యింది. ఇది ప్రపంచవ్యాప్తంగా బిలియన్ల కొద్దీ ప్రజలను కలుపుతూ, వారికి సమాచారాన్ని అందిస్తోంది. ఈ ప్రపంచాన్ని ఒక గ్లోబల్ విలేజ్‌గా మార్చిన డిజిటల్ విప్లవానికి ధన్యవాదాలు. ఇప్పుడే పుట్టిన ఆల్ఫా జనరేషన్ పిల్లల నుండి వయోవృద్ధ సైలెంట్ మరియు వృద్ధ బేబీ బూమర్స్ వరకు అందరూ సోషల్ మీడియా ఫోటోలు, వీడియోల రుచిని ఆస్వాదిస్తున్నారు. సహపాఠులు, సమవయస్కులు, పాత సహచరులు, స్నేహితులు, బంధువులు, భౌతికంగా తెలియని ఆన్‌లైన్ స్నేహితులు, ఇతరులతో కనెక్ట్ అవ్వడం సోషల్ మీడియా వేదికల్లో ఒక విలువైన భాగం అవుతున్నదా. ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్న కుటుంబ సభ్యులు తమ ఆలోచనలు, వార్తలను పంచుకోవడానికి ఒక సమావేశ స్థలంగా సోషల్ మీడియా వేదిక మారింది. దూర ప్రాంతాలలో ఉన్న స్నేహితులు, కుటుంబ సభ్యులను కనెక్ట్ చేయడం నుండి మార్కెటింగ్, వాణిజ్య కేంద్రామగా మార్చడం వరకు, మనం ఒకరితో ఒకరు సంభాషించే విధానాన్ని సోషల్ మీడియా పునర్నిచిస్తున్నది. కేవలం సందేశాలు పంపడానికి, ప్రజలతో కనెక్ట్ అవ్వడానికి మాత్రమే కాకుండా, సోషల్ మీడియా ఇప్పుడు ఒక ప్రాథమిక మార్కెట్‌గా మారింది, ఇక్కడ వినియోగదారులు తమ ప్రస్తుత అవసరాల కోసం వెతకవచ్చు, కొత్త ఉత్పత్తులను కనుగొనవచ్చు.

### ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవం-2026:

పౌర సమాజంపై సోషల్ మీడియా యొక్క సానుకూల మరియు ప్రతికూల ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం జూన్ 30న ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవాన్ని పాటిస్తున్నాం. ప్రజలు ఒకరితో ఒకరు ఎలా సంభాషిస్తారో, కమ్యూనికేట్ చేస్తారో, స్నేహితులు, కుటుంబ సభ్యులు, మొత్తం ప్రపంచ జనాభాతో ఏం పంచుకుంటారో అనే దానిని సోషల్ మీడియా పునర్నిర్వచిస్తోంది. 2010లో "మ్యాషబుల్" ద్వారా స్థాపించబడిన ఈ వార్షిక కార్యక్రమం, ప్రపంచ కమ్యూనికేషన్, కమ్యూనిటీ నిర్మాణం, సాంస్కృతిక మార్పులపై డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ప్రభావాన్ని వేడుకగా జరుపుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 5.79 బిలియన్ల మంది ప్రజలు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను చురుకుగా ఉపయోగిస్తున్నారు, ఈ నెట్‌వర్క్‌లలో ప్రతిరోజూ ప్రతి ఒక్కరు సగటున 2 గంటల 27 నిమిషాలు గడుపుతున్నారు. జెన్ z యువత, సగటు వినియోగదారుడి కంటే రోజుకు 54 శాతం ఎక్కువ సమయాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై, యూజర్-జనరేటెడ్ కంటెంట్‌ను చూడటంలో గడుపుతున్నారు. 8 బిలియన్లకు పైగా ఉన్న ప్రపంచ జనాభాలో, 5.79 బిలియన్ల నెటిజన్లు ఆన్‌లైన్‌లో కనెక్ట్ అవుతూ, సోషల్ మీడియా వినియోగదారులు ఇప్పుడు "సూపర్‌మెజారిటీ"గా ఉన్నారు. 2026 ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవం, పేద, ధనిక అనే తేడా లేకుండా సమాజాన్ని సోషల్ మీడియా ఎలా ప్రభావితం చేసిందో గుర్తించే ఈ రోజు యొక్క 17వ ప్రపంచ వేడుకను సూచిస్తుంది.

### ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవం-2026 యొక్క ఇతివృత్తం:

ప్రపంచ సోషల్ మీడియా దినోత్సవం-2026 యొక్క ఇతివృత్తం "డిజిటల్ ప్రపంచాన్ని ఏకం చేయడం", అనే అంశంతో ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు ప్రజలను, సంస్కృతులను మరియు వర్గాలను ఎలా కలుపుతాయో తెలియజేయడంపై దృష్టి పెడుతుంది. ఈ రోజున సామాజిక మాధ్యమ నిపుణులకు, సృష్టికర్తలకు, సాధారణ వినియోగదారులకు సోషల్ మీడియా వేడుకగా సంబరాలు జరుపుకోవడానికి ఒక అవకాశాన్ని ఇస్తుంది, అదే సమయంలో ప్లాట్‌ఫారమ్‌లను మరింత మెరుగ్గా, ఆరోగ్యకరంగా, నిజాయితీగా ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తుంది. సృష్టికర్తలకు ధన్యవాదాలు చెప్పడం, పాత స్నేహితులతో తిరిగి కలవడం, కొత్త ప్లాట్‌ఫారమ్‌ను ప్రయత్నించడం, మీ స్వంత కథను లేదా సానుకూల సందేశాలను పంచుకోవడం, ఆన్‌లైన్ చర్చలలో పాల్గొనడం, చిన్న వ్యాపారాన్ని లేదా స్వచ్ఛంద సంస్థను ప్రోత్సహించడం, పాక్షిక విరామం తీసుకోవడం, యువతతో మాట్లాడటం, ఈ ప్లాట్‌ఫారమ్‌ల ప్రయోజనాలు, దుష్ప్రభావాలను వ్యాప్తి చేయడం, మీకు మరియు ఇతరులకు అవగాహన కల్పించడం, మీ ఫీడ్‌బ్యాక్‌ను ఆడిట్ చేయడం వంటి అనేక విధాలుగా సోషల్ మీడియా దినోత్సవాన్ని జరుపుకుంటారు.

### ముఖ్యమైన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు:

సోషల్ మీడియా దినోత్సవానికి అత్యంత ముఖ్యమైన భాగస్వాములు, బ్రాండ్‌లుగా మెటా, హూట్‌సూట్, స్ప్రౌట్ సోషల్, టిక్‌టాక్, లింక్‌డిన్, ఎక్స్/ట్విట్టర్, మ్యాడ్‌హేబుల్ మొదలైనవి బహుళ ప్రజాదరణ పొందాయి. 1997లో ప్రారంభించబడిన మొదటి సోషల్ మీడియా సైట్‌గా "సిక్స్‌డిగ్రీస్"ను పరిగణిస్తారు. 2004లో ఫేస్‌బుక్‌ను సహ-స్థాపించిన మార్క్ జుకర్‌బర్గ్‌ను "సోషల్ మీడియా దినోత్సవ హీరో"గా భావిస్తారు. మొదటి ఆధునిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 2002లో ఫ్రెండ్‌స్టర్. లింక్‌డిన్ 2003లో, ఫేస్‌బుక్ ప్రారంభమైన అదే సంవత్సరం 2004లో మైస్పేస్ ప్రారంభించబడ్డాయి. యూట్యూబ్ 2005లో వీడియోల కోసం తన వెబ్‌సైట్‌ను ప్రారంభించగా, ట్విట్టర్ 2006లో దానిని అనుసరించింది. ఇన్‌స్టాగ్రామ్ 2010లో ప్రారంభించబడింది. సోషల్ మీడియా వార్తలు, షాపింగ్, వ్యాపారాల కోసం ఇన్‌ఫ్లుయెన్సర్‌లను కనుగొనడం, సాధారణ వినోదం కోసం ఒక పెద్ద వనరుగా మారింది. ఏఐ, క్రియేటర్లు, సోషల్ కామర్స్ ద్వారా నిర్వచించబడిన యుగంలో 17వ సోషల్ మీడియా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. నెలవారీ ఫేస్‌బుక్ వినియోగదారులు 3 బిలియన్లు, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు 2 బిలియన్లకు పైగా, వాట్సాప్ వినియోగదారులు 2 బిలియన్లు, టిక్‌టాక్ వినియోగదారులు 1.5 బిలియన్లు మరియు వీచాట్ వినియోగదారులు 1.3 బిలియన్లు ఉన్నారు. ఒక్క చైనాలోనే ఒక బిలియన్‌కు పైగా సోషల్ మీడియా వినియోగదారులు ఉండగా, భారతదేశంలో




870 మిలియన్లు, అమెరికాలో 313 మిలియన్లు మరియు ఐరోపాలో 731 మిలియన్ల వినియోగదారులు ఉన్నారు.

### సోషల్ మీడియా మర్యాదలు:

మన జీవితంలోని ఏ దశలోనైనా బాధ్యతాయుతమైన నెటిజన్‌గా పాటించాల్సిన కొన్ని మర్యాదలు ఉన్నాయి. ఆన్‌లైన్‌లో సంభాషించేటప్పుడు మీరు నిజాయితీగా మీలాగే ఉండండి. సంబంధాలను పెంచుకోవడానికి మనం కంటెంట్‌ను లైక్, కామెంట్, షేర్ చేయాలి కానీ, హానికరమైన వార్తలను కాదు. మనం ఆన్‌లైన్‌లో మాట్లాడేటప్పుడు ఎల్లప్పుడూ మర్యాదపూర్వకమైన మరియు వ్యక్తిగత లేదా వృత్తిపరమైన ధోరణిని ఉపయోగించాలి. ఆన్‌లైన్‌లో కంటెంట్‌ను షేర్ చేసేటప్పుడు అసలు మూలానికి తగినంత గుర్తింపు ఇవ్వండి. మీ పరిధిని లేదా కంటెంట్ మూలం యొక్క పరిధిని విస్తరించడానికి హ్యాష్‌ట్యాగ్‌లను ఉపయోగించండి. మీ ప్రేక్షకులను స్వయంగా పెంచుకోవడానికి విలువైన కంటెంట్‌ను సృష్టిద్దాం. ప్రతికూల ఆన్‌లైన్ వాదనలు లేదా సైబర్ బెదిరింపులలో పాల్గొనకుండా ఉండండి. సోషల్ మీడియా ఒక శాపంగా కాకుండా సానుకూల సాధనంగా పనిచేసేలా చూసుకోవడానికి, సమయ పరిమితుల సరిహద్దులను నిర్దేశించడం, మీ ఫీడ్‌ను నిర్వహించడం, సమాచారం యొక్క ప్రామాణికతను తనిఖీ చేయడం, భౌతిక ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవ్వడానికి డిజిటల్ డిటాక్స్‌లను షెడ్యూల్ చేయడం ద్వారా తగినన్ని విరామాలు తీసుకోవడం వంటి మీ డిజిటల్ అలవాట్లను నియంత్రణలోకి తీసుకోండి.

### సోషల్ మీడియా వరమా, శాపమా!

సోషల్ మీడియా అనేది రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. అనుసంధానం, విద్య, వ్యాపార ప్రయోజనాల కోసం ఉపయోగిస్తే అది ఒక వరం. అదే వ్యసనం, సైబర్ బెదిరింపులు, అభ్యంతరకరమైన కంటెంట్‌ను చూడటం లేదా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి దారితీసినప్పుడు అది శాపంగా మారుతుంది. సోషల్ మీడియా ప్రయోజనాలలో అనుసంధానం, సహకారాలు, బ్రాండింగ్, ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్కరణలు, దూరాలను తొలగించడం వంటివి ఉన్నాయి. అంతిమంగా, దాని ప్రభావం పూర్తిగా ఒక వ్యక్తి యొక్క వినియోగం, స్వీయ క్రమశిక్షణ, డిజిటల్ అక్షరాస్యతపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచవ్యాప్త అనుసంధానాన్ని పెంపొందించడం, జ్ఞానం, సమాచారాన్ని పంచుకోవడం, ఆర్థిక అవకాశాలకు ఆస్కారం కల్పించడం, భావ ప్రకటనా స్వేచ్ఛను ఇవ్వడం ద్వారా ఇది ఒక వరంగా మారింది. ప్రతికూల మార్గాల్లో ఉపయోగిస్తే అది ఒక శాపం అవుతోంది. సోషల్ మీడియా వ్యసనం వల్ల ఏదైనా కోల్పోతామేమోనన్న భయం, ఆందోళన, నిరాశ, తక్కువ ఆత్మగౌరవానికి దారితీయవచ్చు. నకిలీ వార్తలు వేగంగా వ్యాపించి ప్రజాభిప్రాయాన్ని తారుమారు చేస్తూ విభజన కలిగించే 'ఎకో ఛాంబర్లను' సృష్టిస్తాయి. 'లైక్‌లు', అల్గారిథమిక్ స్క్రోలింగ్ యొక్క డోపమైన్ లూప్ అత్యంత వ్యసనకరమైనది, ఇది ఉత్పాదకతనే కాకుండా ఏకాగ్రతను నేరుగా తగ్గిస్తుంది. ఇది సైబర్ బెదిరింపులకు కూడా దారితీయవచ్చు. మన వ్యక్తిగత గోప్యతలోకి చొరబడవచ్చు. శారీరక మానసిక ఆరోగ్యంపై ప్రభావం, గోప్యతా సమస్యలు, తప్పుడు వార్తల వ్యాప్తి, దుర్వాసనల, తక్కువ గ్రహణశక్తి వంటి సోషల్ మీడియా యొక్క చీకటి కోణాలను బహిర్గతం చేయండి.

సామాజిక మాధ్యమాల గురించి లేదా మానవ సమాజంపై వాటి ప్రభావం గురించి ఎవరెలా భావించినప్పటికీ, గత శతాబ్దంలో విడుదలైన ఏ ఇతర సాంకేతికతతో పోల్చినా సమాజంపై అత్యంత పెద్ద ప్రభావాన్ని చూపింది సామాజిక మాధ్యమమే అనేది వాస్తవం.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



రమేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు



రాజుకు జన్మదిన శుభాకాంక్షలు



నరేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు


# న్యాయవ్యవస్థకు స్వేచ్ఛతో పాటు జవాబుదారీతనమూ అవసరమే



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

భారత ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థ అంతిమ ఆశ్రయం. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు విఫలమైన సందర్భాల్లో కూడా ప్రజలు న్యాయస్థానాలనే ఆశ్రయిస్తారు. ఆ విశ్వాసానికి మూలం న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం. అయితే స్వాతంత్ర్యం అంటే జవాబుదారీతనం లేకపోవడం కాదనే సత్యాన్ని న్యాయవ్యవస్థ కూడా గుర్తించాల్సిన సమయం వచ్చింది.

ఇటీవల హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన న్యాయాధికారి అరవింద్ మల్హోత్రా తన కంటే జూనియర్లను హైకోర్టు న్యాయమూర్తులుగా సిఫారసు చేయగా, తనను ఎందుకు పక్కన పెట్టారో తెలుసుకోవాలనడం ఈ చర్చను మరోసారి ముందుకు తీసుకొచ్చింది. వ్యక్తిగతంగా ఇది ఒక అధికారికి జరిగిన అన్యాయం మాత్రమే కాదు. న్యాయమూర్తుల నియామక వ్యవస్థ ప్రజాస్వామ్య సూత్రాలకు ఎంత మేరకు అనుగుణంగా ఉందనే పెద్ద ప్రశ్నను కూడా లేవనెత్తింది.




భారత రాజ్యాంగ నిర్మాతలు న్యాయవ్యవస్థకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. అయితే న్యాయమూర్తుల నియామకాలకు సంబంధించిన పూర్తి విధానాన్ని రాజ్యాంగంలో పేర్కొనలేదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 217 హైకోర్టు న్యాయమూర్తి కావడానికి అవసరమైన అర్హతలను మాత్రమే నిర్దేశించింది. కానీ అర్హులైన వారిలో ఎవరిని ఎంపిక చేయాలి? ఎలాంటి ప్రమాణాలకు ఎంత ప్రాధాన్యం ఇవ్వాలి? అనే అంశాలను పేర్కొనలేదు. ఆ ఖాళీని తరువాత సుప్రీంకోర్టు తీర్పుల ద్వారా ఏర్పడిన కొలీజియం వ్యవస్థ భర్తీ చేసింది.

అయితే, న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి రూపొందించిన ఈ వ్యవస్థ, క్రమంగా పూర్తిగా మూసివేసిన వ్యవస్థగా మారిపోయిందనే విమర్శలు చాలా కాలంగా వినిపిస్తున్నాయి. మాజీ న్యాయమూర్తి జస్టిస్ జె. చలమేశ్వర్ ఒకసారి చేసిన వ్యాఖ్య ఇప్పటికీ ప్రాసంగికంగానే ఉంది. “పారదర్శకత లేని వ్యవస్థ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతుంది” అని ఆయన కొలీజియం సమావేశాల మినిట్స్‌ను బహిర్గతం చేయాలని కోరుతూ భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థకు ప్రజల గౌరవం కేవలం అధికారంతో రాదు; విశ్వసనీయతతో వస్తుందనే సందేశాన్ని ఆయన అప్పుడే చెప్పారు.

భారత మాజీ అటార్నీ జనరల్ సోలీ సోరాబ్జీ కూడా న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని బలంగా సమర్థించినప్పటికీ, కొలీజియం వ్యవస్థలో పారదర్శకత పెరగాలని పలుమార్లు సూచించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, నియామక ప్రక్రియలో రాజకీయ జోక్యాన్ని నిరోధించడం ఎంత అవసరమో, అదే స్థాయిలో ప్రజల నమ్మకాన్ని పెంచే విధంగా కారణాలను వెల్లడించడం కూడా అంతే అవసరం.

మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి. లోకూర్ అనేక సందర్భాల్లో సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు శాశ్వత సచివాలయం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కొలీజియం సభ్యులు పదవీ విరమణతో మారిపోతుంటారు. దాంతో నిర్ణయాల్లో కొనసాగింపు, సంస్థాగత జ్ఞాపకశక్తి దెబ్బతింటుంది. ఒక శాశ్వత సచివాలయం ఉంటే అభ్యర్థుల సేవా చరిత్ర, పనితీరు, ఫిర్యాదులు, ప్రశంసలు వంటి అంశాలను క్రమబద్ధంగా నమోదు చేసి, ఒకే ప్రమాణాలతో పరిశీలించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎన్. వెంకటచలయ్య కూడా గతంలో న్యాయవ్యవస్థకు స్వాతంత్ర్యం ఎంత ముఖ్యమో, అదే సమయంలో పారదర్శకత కూడా అంతే అవసరమని అనేక సందర్భాల్లో అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఏ రాజ్యాంగ సంస్థ కూడా ప్రజల ప్రశ్నలకు పూర్తిగా అతీతంగా ఉండకూడదని ఆయన చెప్పిన మాటలు ఇప్పటికీ వర్తిస్తాయి.

ప్రఖ్యాత న్యాయవేత్త ఫాలీ ఎస్. నారిమన్ కొలీజియం వ్యవస్థను సమర్థించినప్పటికీ, అది “పరిపూర్ణ వ్యవస్థ కాదు” అని స్పష్టంగా అంగీకరించారు. కార్యనిర్వాహక జోక్యం కంటే కొలీజియం మెరుగైనదే అయినప్పటికీ, అందులో లోపాలు ఉన్నాయని, వాటిని సరిదిద్దేందుకు అంతర్గత సంస్కరణలు తప్పనిసరిగా చేపట్టాలని ఆయన సూచించారు.

మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ కూడా న్యాయమూర్తుల నియామకాల్లో ప్రతిభతో పాటు సామాజిక వైవిధ్యం, ప్రాంతీయ సమతుల్యత, మహిళల ప్రాతినిధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. న్యాయవ్యవస్థ సమాజాన్ని ప్రతిబింబించాల్సిందే తప్ప, కొద్దిమంది సామాజిక వర్గాలకే పరిమితం కాకూడదని ఆయన అభిప్రాయపడ్డారు.

న్యాయపరిశోధన రంగంలో ప్రముఖ పత్రికలైన “ఇండియన్ లా రివ్యూ”, “నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా రివ్యూ”, “జర్నల్ ఆఫ్ ఇండియన్ లా అండ్ సొసైటీ” వంటి పత్రికల్లో వెలువడిన అనేక పరిశోధనా వ్యాసాలు కూడా ఒకే విషయాన్ని పదేపదే గుర్తుచేస్తున్నాయి. న్యాయమూర్తుల వ్యక్తిగత చర్చలు గోప్యంగానే ఉండవచ్చు. కానీ ఎంపికకు ఉపయోగించే ప్రమాణాలు మాత్రం బహిరంగంగా ఉండాలని అవి సూచిస్తున్నాయి. కారణాలు చెప్పకుండా తీసుకునే నిర్ణయాలు ఎంత నిష్పాక్షికమైనవైనా ప్రజలలో అనుమానాలను పెంచుతాయని ఆ పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి.

అంతర్జాతీయ అనుభవాలు కూడా ఇదే విషయాన్ని బలపరుస్తున్నాయి. యునైటెడ్ కింగ్‌డమ్‌లో జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్, దక్షిణాఫ్రికాలో జ్యుడీషియల్ సర్వీస్ కమిషన్, కెనడాలోని న్యాయమూర్తుల ఎంపిక విధానాలు పూర్తిగా రాజకీయ ప్రభావానికి లోనుకాకుండా, అదే సమయంలో పారదర్శకతకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నాయి. అభ్యర్థుల ఎంపికకు అనుసరించే ప్రమాణాలు బహిరంగంగా ప్రకటించడం, దరఖాస్తులను క్రమబద్ధంగా పరిశీలించడం, ఎంపిక ప్రక్రియను సంస్థాగతంగా నిర్వహించడం వంటి విధానాలు అక్కడ అమలులో ఉన్నాయి. భారతదేశం వాటిని యథాతథంగా అనుసరించాల్సిన అవసరం లేకపోయినా, వాటి నుంచి నేర్చుకోవాల్సిన అంశాలు మాత్రం ఉన్నాయి.

నేషనల్ జ్యుడీషియల్ అపాయింట్‌మెంట్స్ కమిషన్ (ఎన్.జె.ఎ.సి.)ను సుప్రీంకోర్టు రద్దు చేసినప్పుడు కూడా ఒక ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేసింది. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే మార్పులను అంగీకరించలేమని చెబుతూనే, కొలీజియం వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు మెమొరాండం ఆఫ్ ప్రొసీజర్‌ను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి, సంబంధిత వర్గాలకు సూచించింది. దురదృష్టవశాత్తు ఆ సంస్కరణలు ఇంకా పూర్తిగా అమలు కాలేదు.

ఇక్కడ ప్రధానంగా అవసరమయ్యేవి విప్లవాత్మక మార్పులు కావు. ముందుగా, కొలీజియం ఎంపికకు అనుసరించే ప్రమాణాలను అధికారికంగా ప్రకటించాలి. రెండవది, పక్కన పెట్టబడిన అభ్యర్థికి కనీసం సాధారణ స్థాయిలో అయినా కారణాలు తెలియజేయాలి. మూడవది, నియామక ప్రక్రియకు ఒక శాశ్వత సచివాలయాన్ని ఏర్పాటు చేసి సంస్థాగత జ్ఞాపకశక్తిని కాపాడాలి. నాలుగవది, అభ్యర్థులపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించేందుకు స్పష్టమైన విధానాన్ని రూపొందించాలి. ఐదవది, మహిళలు, వెనుకబడిన వర్గాలు, వివిధ ప్రాంతాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే విధంగా విధానపరమైన మార్గదర్శకాలు రూపొందించాలి.

ప్రజాస్వామ్యంలో ప్రతి రాజ్యాంగ సంస్థ ప్రజల విశ్వాసంపైనే నిలబడుతుంది. న్యాయవ్యవస్థ విషయంలో ఈ సత్యం మరింత ప్రాధాన్యాన్ని సంతరించుకుంటుంది. ఒక న్యాయమూర్తి తన ప్రతి తీర్పుకు కారణాలు చెప్పాల్సిందేనని న్యాయసూత్రం చెబుతుంది. అదే సూత్రం న్యాయమూర్తులను ఎంపిక చేసే వ్యవస్థకూ వర్తించాలి. ఎందుకంటే న్యాయం జరగడం మాత్రమే కాదు; న్యాయం జరిగినట్లు ప్రజలకు కనిపించడము కూడా అంతే ముఖ్యం.

న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యాన్ని కాపాడటం ఎంత అవసరమో, దానిపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కూడా అంతే అవసరం. ఆ విశ్వాసం రహస్యాలతో కాదు, పారదర్శకతతో పెరుగుతుంది. అధికారంతో కాదు, జవాబుదారీతనంతో బలపడుతుంది. కొలీజియం వ్యవస్థ ఈ సత్యాన్ని ఎంత త్వరగా అంగీకరిస్తే, భారత న్యాయవ్యవస్థ అంతగా బలపడుతుంది. స్వతంత్రతకు ప్రత్యామ్నాయం లేదు. కానీ స్వతంత్రతకు విశ్వసనీయతను జోడించేది పారదర్శకత మాత్రమే. అదే ప్రజాస్వామ్యానికి, అదే న్యాయపాలనకు నిజమైన బలం.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ బ్యాగులు పంపిణీ



**జనసైన్యం సిటి**

గుమ్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి "ఉదారం శ్రీనివాస్" . శ్రీనివాస్ గారి కుమార్తె ప్రమాదవసత్తు మరణించడం జరిగినది.. ఈరోజు 8 వర్ధంతి సందర్భంగా "శ్రీ ఉదరం మాన్విత" జ్ఞాపకార్థం గుమ్లాపూర్ ప్రభుత్వ పీఠశాలా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది... ప్రధానోపాధ్యాయులు గాజుల వీరేశం గారు మాట్లాడుతూ బ్యాగుల పంపిణీ కార్యక్రమం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. పూర్వ విద్యార్థులు ప్రాథమిక పాఠశాలకు ఎల్లప్పుడు ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలి... మరియు గ్రామం లోని పిల్లలను స్కూల్లో చేర్పించి ప్రతి సంవత్సరం మన ప్రాథమిక పాఠశాలను కాపాడుకోవాలని కోరినారు ..ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ "లింగాల ఆనంద్,, "మనుమయ సంఘం" అధ్యక్షులు ఉదరం కనుక చారి.. పూర్వ విద్యార్థులు వెల్మ బాపురెడ్డి, కొలపురి నాంపెల్లి మెండే కొమురయ్య జోగినపెల్లి శ్రీకాంత్ రావు మరియు ఉపాధ్యాయులు ఎసాధశివ్, ఎష్ట్ర శ్రీలత పాల్గొన్నారు...

## శిశు మందిర్ లో ఘనంగా జ్యేష్ట పౌర్ణమి, ఏరువాక పూర్ణిమ యజ్ఞం



**జనసైన్యం సిటి**

స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జ్యేష్ట పౌర్ణమి మరియు ఏరువాక పూర్ణిమ సందర్భంగా పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కార్యదర్శి కోల అన్నా రెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, పులల శ్యామ్, జి.ఎ. సత్యనారయణ, కొంజర్ల మహేష్ యజ్ఞంలో పాల్గొనగా జ్యోషం అభిలాష్ యజ్ఞం గావించారు.కోల అన్నారెడ్డి గారు మాట్లాడుతూ ఏరువాక పూర్ణిమ రైతుల పండుగ అని రైతులకు పంటలు సుభిక్షంగా పండాలని కోరుకుంటున్నామని ఈ సంధర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందశీ, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళ దేవి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, చందా సుధాకర్, కునడి రామ్ రెడ్డి, వీ. భాస్కర్ రెడ్డి, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖ నిర్లక్ష్యంపై కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన.




**జనసైన్యం సిటి**

జిల్లాలోని విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట కళ్ళకు గంతలు , ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం.. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దొగ్గలి శ్రీధర్ , మాదాసు సంజీవ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ చేస్తున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరిస్తున్నారని దీనిపై విద్యాశాఖ అధికారులకు పాలుసార్లు వివిధ సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారుల తీరు మారలేదని అని మండిపడ్డారు. అదేవిధంగా విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థల ఆర్దిక దోపిడిని పరోక్షంగా సహకరించే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారి స్పందించాలని పేద విద్యార్థులకు 25% ఉచిత విద్యను అమలు చేయాలని అదేవిధంగా , ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని , ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యాసంస్థల ఎదుట ఫీజుల వివరాలు తెలిపే పట్టికను ఏర్పాటు చేయాలని , ప్రైవేటు విద్యాసంస్థల దోపిడి అరికట్టాలని డి ఎఫ్ ఆర్ సి మాత్రమే అనుమతించిన ఫీజులు వసూలు చేయాలని తోక పేర్లతో ఐఐటి , నీట్ , ఒలంపియాడ్ , ఇంటర్నేషనల్ వంటి తోక పేర్లతో నడుస్తున్న విద్యాసంస్థలపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని శ్రీధర్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు జులై 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు , కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు వాయిల రాజ్ కుమార్ , దుప్పటపల్లి మురళి , విద్యార్థి సంఘం నాయకులు కుసుంబ ఆదర్శ్ , రవీంద్ర చారి , కట్ట సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ప్రణాళికలు ఆర్థిక విధానాల రూపకల్పనలో గణాంకాలే దిక్సూచి

### (జూన్ 29న జాతీయ గణాంకాల దినోత్సవం సందర్భంగా)



నేదునూరి కనకయ్య

మానవ అభివృద్ధిలో గణాంకాలు ముఖ్య పాత్ర పోషిస్థాయి. కేంద్ర' రాష్ట్ర స్థానిక.ప్రభుత్వాలు అభివృధి ప్రణాళికలు సంక్షేమ పథకాలు ఆర్థిక విధానాల రూపకల్పనలోగణాంకాలు దిక్షూచిగా పనిచేస్తాయి. కేంద్ర' రాష్ట్రాల మధ్య వనరుల పంపిణీ కేటాయింపు పెట్టుబడులు స్థాయిని నిర్ణయించడానికి ఆధునిక ప్రభుత్వాలకు గణాంకాలు అవసరం. ఖచ్చితమైన డాటా కనుగొనడానికి గణాంకాలు ఉపయోగపడుతాయి. ఉదాహరణకు 10 సంవత్సరాలలో జనాభా పెరుగుదల తెలియాలంటే గణాంకాలు డాటాను చూడవలసిందే.

29 జూన్ జాతీయ గణాంకాల దినోత్సవం గణాంక ఆర్థిక ప్రణాళిక రూపకల్పనలో ప్రొఫెసర్ కీర్తి' శేలు ప్రశాంత చంద్ర మహలనోబిస్ స్వాతంతంత్ర అనంతరం ఆర్థిక ప్రణాళికా మరియు గణాంక అభివృధి రంగాలకు ఆయన చేసిన గణనీయమైన విశేష సేవలకు కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 29వ తేదీని ఆయన జయంతిని భారత ప్రభుత్వం గణాంకాల దినోత్సవంగా ప్రకటించింది.

సామాజిక ఆర్థిక ప్రణాళిక మరియు ఆర్థిక యాజమాన్య విధాన రూపకల్పనలో గణాంక శాస్త్రం యొక్క పాత్ర ప్రాముఖ్యత గురించి ప్రొఫెసర్ మహలనోబిస్ నుండి ప్రేరణ పొందడానికి యువతరంలో గణాంక శాస్త్రం పై అవగాహన కల్పించడం సదస్సులు సమావేశాలు చర్చలు ఏర్పాటు చేయడం గణాంకాల ప్రాధాన్యత మీద అవగాహన చైతన్యం కలిగించడంఈ దినం యొక్క ముఖ్య లక్ష్యం.

మహలనోబిస్ రచనలు కృషి

భారత ప్రభుత్వం 2007 లో మొట్ట మొదటి సారిగా ప్రొఫెసర్ మహాలనోబిస్ జన్మదినమైన జూన్ 29 ని జాతీయ గణాంకాల దినోత్సవంగా ప్రకటించింది. స్టాటిస్టిక్స్ రంగములో మహాలనోబిస్ విశేష రచనలు చేశారు. మహాలనోబిస్ చేసిన శాంపిల్ సర్వే పరిశోధన ఫలితంగా దేశంలో పరిశోధన శిక్షణ సంస్థలు ఏర్పడ్డాయి.

1931 లో ప్రొఫెసర్ మహలనోబిస్ ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ (XJ>X) స్థాపించారు. ఆయనను ఫాథర్ ఆఫ్ ఇండియన్ స్టాటిస్టిక్స్ అని కూడా పిలుస్తారు . పెద్ద ఎత్తున నమూనా సర్వే రూపకల్పన విధానాలు రూపొందించాడు.

మల్టీవియారిట్ పై స్పేస్ లోని రెండు డాటా సెట్ల మధ్య పోలిక కొలమానమైన మహలనోబిస్ దూరం అనబడే పద్ధతిని రూపొందించాడు. ఈపద్ధతి ద్వారా (వీణ) అతను బాగా గుర్తుండి పోయాడు. రెండూ లేదా అంతకంటే ఎక్కువ వెరియబుల్స్ పరస్పర సంబంధం కలిగి ఉన్నప్పుడు మహల్ దూరం(వీణ) ఉపయోగపడుతుంది. మరియు పాలకుడితో దూరాన్ని కొలవడం సాధ్యం కాదు. (M D) ఈ కొలత సమస్యను పరిష్కరిస్తుంది.

ఎందుకంటే ఇది బహుళ వేరియబుల్స్ కోసం పాయింట్లు మధ్య దూరాలను పరస్పర సంబంధం ఉన్న పాయింట్లను కూడా కొలుస్తుంది.

ప్రణాళిక బద్దంగా సమాచారాన్ని రాబట్టడంలో గణాంకాలు అన్ని రంగాలలో బహుముఖ పాత్ర పోషిస్తాయి. గణాంకాల ద్వారా కచ్చితమైన సమాచారాన్ని స్పష్టంగా సంక్షిప్తంగా పొందవచ్చు.మహలనొబిస్ అనువర్తిత గణాంక వేత్త మహాలనోబిస్ దూరం 'గణాంక కొలత' యాదృచ్ఛిక నమూనా పద్ధతిని ప్రవేశ పెట్టాడు. నేటి సర్వేలకు ఆద్యుడు మహలనోబిస్ నేడు నిర్వహిస్తున్న పలు సర్వేల విధానాన్ని పైలట్ సర్వేల భావాన్ని నమూనా పద్ధతుల ప్రాముఖ్యతను చాటి చెప్పాడు.


భారత ప్రణాళిక వ్యవస్థ పితామహుడిగా గుర్తింపు పొందిన మహాలనో బిస్ సేవలను గుర్తించి భారత ప్రథమ ప్రధాన మంత్రి జవహర్లాల్ నెహ్రూ భారత ప్రభుత్వ గణాంక సలహాదారుగా నియమించాడు.

భారీవ్యూహం బి మహలనోబిస్ మోడల్ భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యత ఇచ్చిన భారత రెండవ పంచ వర్ష ప్రణాళిక (1956బి61)లో మహాలనోబిస్ సభ్యుడు సోవియెట్ ఆర్థిక వేత్త+ూా ఫీల్డ్ మాన్ తో కలిసి రెండవ పంచ వర్ష ప్రణాళిక కోసం రెండు రంగాల ఇన్పుట్ అవుట్ పుట్ మోడల్ ఫీల్డ్ మెన్ బి మహలనోబిస్ మోడల్ ను రూపొందించాడు. వర్ధమాన ఆర్థిక వ్యవస్థకు ఉపయోగకరమైన ప్రమాణాలను మహాలనోబిస్ ప్రవేశ పెట్టాడు . మహలనోబిస్ జాతీయాదాయ కమిటీ చైర్మన్ గా స్థూల జాతీయ ఉత్పత్తి అంచనాలు జాతీయ ఆదాయ అంచనాలకు ప్రాతిపదికలను రూపొందించాడు.

ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి మూలధన ఉత్పత్తి నిష్పత్తి పొదుపు పెట్టుబడి వృది అభివృధి మధ్య ఉన్న సంబశీధాన్ని మహలనోబిస్ సమగ్రంగా అధ్యయనం పరిశోధన చేశారు.

జాతీయ గణాంక వ్యవస్థ(చీూ)ను స్థాపించడంలో మహలనోబిస్ కీలకపాత్ర పోషించాడు.

గణాంకాల ప్రాధాన్యత గణాంకాలు డేటాను సేకరించడం విశ్లేషించడం' నిర్వహించడం ప్రాతినిధ్యం వహించడం లాంటి అంశాలు ప్రాముఖ్యాన్ని కలిగి వుంటాయి. దేశ ఆర్థిక ప్రణాళికలు ఆర్థిక విధానాలు వనరుల పంపిణీ కేటాయింపు వినియోగం వివిధ రంగాల మధ్య పెట్టుబడులు కేటాయింపుకు వివిధ రంగాల మధ్య బడ్జెట్ కేటాయింపు. ఆర్థిక ప్రగతి పురోగతి పథకాల రూపకల్పన సమీక్షా అమలుకు ఉపయోగ పడతాయి.




విద్య వైద్య రంగం గణాంకాలు

ఆరోగ్య సంరక్షణ రంగములో గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయి.

సామాజిక ఆర్థిక పారిశ్రామిక సర్వేలు నిర్వహించడం లో సహాయపడతాయి.

దేశములో లభించే వనరులను సద్వినియోగం పరుచుకోవడానికి అవలంబించాల్సిన విధానాల రూపకల్పనలో ఉపయోగ పడతాయి. విద్య' వైద్య రంగాల అభివృద్ధికీ అవసరమగు ప్రణాళికలు రూపొందించడానికి ప్రణాళిక సంఘం గణాంకాలను ఉపయోగిస్తుంది.

అభివృద్ధి వ్యూహాలు బిగణాంకాలు

ఆరోగ్య సంరక్షణ మాత్రమే కాకుండా పారిశ్రామిక సేవా రంగాలలో అభివృధి వ్యూహాలను ప్రణాళికను రూపొందించడానికి సహాయ పడుతుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిర్మాణ రంగం అమ్మకాలు మార్కెటింగ్ బ్యాంకింగ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ రవాణా మొదలగు రంగాలకు గణాంకాలు దిక్సూచి లాగా పనిచేస్తాయి. మానవ జీవితములో ప్రభుత్వాల ఆర్థిక వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించిన గణాంకశాస్త్ర పరివ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రొఫెసర్ మహాలనొబిస్ కృషిని విశ్వ వ్యాప్తంగా చేద్దామని ప్రతిజ్ఞ చేద్దాం.

ఐక్యరాజ్య సమితి లక్ష్యమైన సుస్థిర అభివృధి లక్ష్య సాధనలో ముందుకు వెళ్ళడానికి పౌర సమాజం ప్రభుత్వాల భాగస్వామ్యం సమన్వయము సామర్థ్యం పెంచుకొని .సుస్థిర అభివృద్ధి సిద్ధిస్తుందని ఆశిద్దాం.

## వివో మహిళా సమైక్య భవనం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.




చిగురు మామిడి మండలం ఓగులాపూర్ లో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వివో మహిళా సమైక్య భవనం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లు , సర్పంచ్ లు , వివిధ విభాగాల అధికారులు,గ్రామ మహిళా సమైక్య సంఘం ప్రతినిధులు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...మహిళా సమైక్య భవనం ప్రారంభం సందర్భంగా ఒగులాపూర్ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు .ఈ మహిళా సమైక్య భవనం కేవలం ఒక భవనం మాత్రమే కాదు, గ్రామ ప్రజల ఐక్యతకు, మహిళల సాధికారతకు, గ్రామాభివృద్ధికి ఒక కేంద్ర బిందువుగా నిలవబోతోంది.మహిళా సంఘాల సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, శిక్షణా తరగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, గ్రామాభివృద్ధికి సంబంధించిన సమావేశాలు ఇకపై ఒకే చోట నిర్వహించుకునే అవకాశం ఈ భవనం ద్వారా కలుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, రైతు సంక్షేమం, విద్య, వైద్యం వంటి అన్ని రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామాలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి. ఈ సమైక్య భవనం గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎల్లప్పుడూ ఉపయోగపడేలా అందరూ కలిసి పరిరక్షించాలి.ఒగులాపూర్ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వం తన వంతు సహకారాన్ని అందిస్తుంది .ఈ భవనం నిర్మాణానికి స్థలం విరాళం ఇచ్చిన దాతలకు అభినందనలు.

## ఎస్ఐఆర్ ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**జనసైన్యం సిటి**

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఎస్ఐఆర్ ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఇంటింటికీ కొనసాగుతున్న SIR ఓటరు సవరణ ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (B L Oలు), బూత్ లెవల్ ఏజెంట్లు (B L Aలు)తో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు.2002 మరియు 2025 ఓటరు జాబితాలను ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి, ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని అవగాహన కల్పించారు.

## అదిలాబాద్ పార్లమెంట్ లో బిజెపి ని ఓడించాలి

అదిలాబాద్ పార్లమెంట్ లో బిజెపి ని ఓడించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు . ఈ రోజు అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుడిచెర్ల సంజయ్ అదిలాబాద్ పార్లమెంట్ రివ్యూ సమావేశం కి ముఖ్య అతిథిగా హాజరై పూలే అంబేడ్కర్ కాన్షీరాం గార్ల చిత్ర పటాలకు పూలతో నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సమిక్ష సమావేశంలో మూడు జిల్లాలైన అసిఫాబాద్ అదిలాబాద్ నిర్మల్ జిల్లా కమిటీల ను పార్లమెంట్ పరిధి లోని ఏడు అసెంబ్లీల కమిటీ లను రివ్యూ చేశారు. పార్టీ ని బూత్ కమిటీ వరకు నిర్మించాలని నాయకులకు ఆదేశాలు ఇచ్చారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు చాలా కీలకమని ఈ పార్లమెంట్ లో బిజెపి ని ఓడించి బహుజన్ సమాజ్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం లో అధికారంలో ఉన్న బిజెపి రాజ్యాంగం ను రద్దు చేయాలని కుట్ర చేస్తోందని విమర్శించారు. గత ఎన్నికల్లో బహిరంగ సభల్లో బిజెపి నాయకులు మాకు 400 ఎంపిలు ఇస్తే ఈ రాజ్యాంగం ను రద్దు చేస్తామని చెబుతుంటే రాజ్యాంగం వల్ల ప్రయోజనాలు పొందిన బహుజన్ సమాజం నుండి తిరుగుబాటు రాకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగం రద్దు అయితే మనం శాశ్వతంగా బానిసలుగా మారిపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ లో దళితులపై మహిళలపై నిత్యం మానబంగాలు హత్యలు జరుగుతున్నాయి అని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి లకు గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు . బహుజన ఉద్యమం బలోపేతం చేయడం వల్లనే బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. అందుకోసం మనం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మతం పేరు మీద కులం పేరు మీద దేశాన్ని విడదీసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జోన్ ఇంచార్జి కల్లెపెల్లి రాజేందర్, పార్లమెంట్ ఇంచార్జ్ తుడిచెర్ల సంజయ్ , అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రత్నపురం రమేష్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకు రాజ్యం కార్యవర్గ సభ్యులు కాటం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు . ఈ రోజు చెరుకు రాజ్యం ఆద్వర్యం లో ముధోల్ నియోజకవర్గం నుండి వాగ్మారే విలాస్ తన అనుచరులతో నిషాని రామచంద్రం సమక్షంలో బీఎస్పీ లో చేరగా ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.




## పెద్దపల్లి జిల్లా వాసికి జాతీయ స్వర్ణనంది పురస్కారం




పెద్దపల్లి జిల్లా, కాల్వశ్రీరాంపూర్ మండలం, ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు 2025-26 సంవత్సరానికి గాను జాతీయ స్థాయి స్వర్ణ నంది అవార్డు లభించింది. జూన్ 28, 2026 రాత్రి వేద రూరల్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్, వేద ఎన్జీవో, ఎంఎఎంకె ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో కొమురవెల్లిలో నిర్వహించిన జాతీయస్థాయి స్వర్ణ నంది అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని, అవార్డును అందుకున్నారు. సామాజిక సేవ, విద్యాభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం, యువతను ప్రోత్సహించడం, సమాజ సంక్షేమం కొరకు ఈర్ల సమ్మయ్య చేస్తున్న కృషిని, అతని విశిష్ట సేవలను గుర్తించిన నిర్వాహకులు జాతీయ స్వర్ణ నంది అవార్డు పత్రం, జ్ఞాపిక, పూలమాల, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈర్ల సమ్మయ్య గత రెండేళ్లుగా ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. పాఠశాలలో రూ. 30.25 లక్షలు మంజూరు చేయించి 3 తరగతి గదులను నిర్మించారు. గ్రామంలో డ్రాపవుట్స్ లేకుండా చేసి, పిల్లల సంఖ్యను గణనీయంగా పెంచారు. దాతల సహకారంతో పాఠశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ నుంచి 40 బెంచీలు తెప్పించారు. పిల్లల కోసం రూ.1లక్ష విలువైన మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జ్, రూ. 40 వేల విలువైన వాటర్ ట్యాంక్, గ్లాస్ బోర్డ్, స్మైల్ ఫౌండేషన్, రెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో రూ. 8 లక్షల విలువైన ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానెల్ (స్మార్ట్ టీవీ), సోలార్ ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేయించారు. అతి త్వరలోనే పాఠశాలలో కంప్యూటర్లు, ఏసీలు, ఏర్పాటు చేస్తామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి, పిల్లల చదువులో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారు. పిల్లల్ని అద్భుతంగా తయారుచేసి, 2024 నుంచి 2026 వరకు వరుసగా రెండుసార్లు జిల్లా బెస్ట్ స్కూల్ అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈర్ల సమ్మయ్య మహాముత్తారం మండలం నాయక్ పోడ్ కాలనీ మొదటి నియామకం కాబడినారు. అప్పుడు పాఠశాల పశువుల పాకలో నడుస్తుండేది. పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ కు ఆయన లేఖ రాసి, స్థానికుల ద్వారా అక్కడ చక్కటి పాఠశాల భవనాన్ని నిర్మింప చేశారు. అక్కడ పిల్లలకు చక్కటి విద్యను అందించారు, ప్రాథమిక పాఠశాలలు శ్రీరాంపూర్లో 7ఏడు, శ్రీరాంపూర్ ఎస్సీ కాలనీలో 13 సంవత్సరాలు పనిచేసి, వాటిని అద్భుతంగా తయారు చేశారు. వేలాది మంది విద్యార్థులు, యువతను ప్రోత్సహిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దారు. అంతేకాక తన ంపాటలు, సాహిత్యం, సామాజిక సేవ ద్వారా సమాజంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ అవి అర్హులైన ప్రజలకు అందేలా చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పలు స్వచ్ఛంద సేవా సంస్థలు అనేక అవార్డులను అందజేస్తున్నారు. ఈర్ల సమ్మయ్యకు జాతీయస్థాయి స్వర్ణనంది పురస్కారం రావడం పట్ల, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్తులు, మండలం, జిల్లాలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనేకులు ఆయన సేవలను కొనియాడుతూ అభినందిస్తున్నారు.

## లయనిస్టిక్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్‌లి 2026-27 లయనిస్టిక్ సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది.ఈ సందర్భంగా లయన్ మ్యాడం శివకాంత్ పటేల్ PMJF అధ్యక్షుడిగా, లయన్ బట్టు వినోద్ కార్యదర్శిగా, లయన్ మెతుకు చైతన్య ఖజాంచిగా, లయన్ ఐత సూరజ్ సంయుక్త కార్యదర్శిగా, లయన్ కంభం ప్రసాద్ సంయుక్త ఖజాంచిగా, లయన్ ముక్క శరత్ కృష్ణ తక్షణ మాజీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు లయన్ మ్యాడం శివకాంత్ పటేల్ PMJF మాట్లాడుతూ సభ్యులు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేసి, 'వి సర్వ్ (W e Serve) అనే లయన్స్ ఇంటర్నేషనల్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తూ సమాజ సేవలో మరింత ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సభ్యులు, ఆహ్వానితులు, దాతలు, శ్రేయోభిలాషులందరికీ నూతన కార్యవర్గం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

## శ్రీ భవానీ శంకర దేవాలయంలో వైభవంగా పౌర్ణమి వేడుకలు




పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని బీజేపీ నాయకులు దాసరి రాజ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో భగత్ నగర్ లోని శిలామయ భవానీ శంకర దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.్న ఈ వేడుకలో బీజేపీ నాయకులు ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం మరియు రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిడ కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్, ప్రస్తుత డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొన్నారు.

## ఇల్లు పూర్తయిన ఇందిరమ్మ బిల్లులు చెల్లించండి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ లోని గాంధీ రోడ్ లో ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు అయ్యింది ఏలూరు నిర్మాణం లో లక్ష రూపాయలు మరో దిశలో లక్ష రూపాయలు మంజూరు చేసినారు స్లాబు వేసిన తర్వాత లక్ష రూపాయలు మంజూరు చేసినారు ఇల్లు పూర్తయినా కూడా ఇంకా రావాల్సిన రెండు లక్షల రూపాయలు మంజూరు చేయలేదు ఇల్లు పూర్తయిన బిల్లు రాకపోవడంతో ఇంకా అద్దె ఇంట్లోనే నివాసం ఉంటున్నాము. కావున ఇందిరమ్మ బిల్లులు మొత్తం చెల్లించాలని జిల్లా కలెక్టర్ గారిని కుమ్మరి సుగుణ ఆనందులు వేడుకున్నారు 8 నెలలు కావస్తున్న ఇంకా ఇందిరమ్మ బిల్లులు చెల్లించకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు కలెక్టర్ న్యాయం చేసి వెంటనే ఇందిరమ్మ బిల్లులు చెల్లించాలని కుమ్మరి సుగుణ కోరారు.

## ప్రైవేట్ స్కూల్ ఫీజుల దోపిడి అరికట్టాలి



**జనసైన్యం సిటి**


హుజురాబాద్ నియోజకవర్గం లో ఇష్టానుసారంగా ప్రవేట్ స్కూల్ ఫీజుల దోపిడి హరికట్టాలి ఏఐఎఫ్ డీఎస్ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి ప్రభుత్వ పాఠశాల ఉన్నత విద్య చదువుకున్న విద్యావంతులైన ఉపాధ్యాయులచే బోధనలు చేయిస్తున్నారు.ఫీజుల నియంత్రణ చట్టాలు అమలు చేయాలని మన తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని 2009 ప్రకారం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని సుప్రీంకోర్టు ఆదేశాల ఆయా రాష్ట్రాలు పూర్తి బాధ్యత విద్యాహక్కు చట్టం అమలు చేసుకునే బాధ్యత ఉంటుంది జీవో నెంబర్.1.42.10.92 జీవోలు అమలు చేయాలని కొన్ని ప్రైవేట్ స్కూల్లో విద్యా అర్హత లేని ఉపాధ్యాయుల చేత బోధనలు చేయిస్తున్నారని కొన్ని పర్మిషన్ లేకుండానే నిర్వహిస్తున్న కూడా అధికారులు వాటిపై స్పందిస్తలేరని ప్రైవేట్ స్కూళ్లలో స్టేట్ సిలబస్ సెంట్రల్ సిలబస్ అంటూ కర్కులం కిడ్స్ ప్లే స్కూల్ పేర్లతో తల్లిదండ్రుల దగ్గర అధికంగా డబ్బులు తీసుకుంటూ విద్యార్థిని విద్యార్థులను మానసికంగా విమర్శిస్తున్న ప్రైవేట్ ప్రవేట్ స్కూల్స్ యూనిఫామ్స్ బుక్స్ టైప్ బెల్ట్ షూ స్కూల్లలోనే విద్యను వ్యాపారంలా చేస్తున్న ప్రవేట్ యజమాన్యం అమ్ముతున్నారు.హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రమాదకరంగా నడిపిస్తున్న ప్రవేట్ స్కూల్స్ యజమాన్యాలు పెట్రోల్ పంపు వైన్స్ పర్మినెంట్ రూమ్ పక్కనే ఉన్నాయి 100 మీటర్ల దూరంలో ఉండాలని ప్రవేట్ స్కూల్ ఉండాలని తెలిసినా కూడాతుంగలో తొక్కుతున్న కూడా ప్రైవేట్ స్కూల్ యజమాన్యంపై చట్టరీత్యా ఎంఈఓ గారు చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ అంటున్నారు.

## షేర్ అలిబాబా ఉర్స్ ఉత్సవాలకు సీపీకి ఆహ్వానం



**జనసైన్యం సిటి**

జూలై 2వ తేదీన నిర్వహించే హజరత్ షేర్ అలీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలకు రావాలని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలంను కలిసి, దర్గా కమిటీ బాధ్యులు సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈమేరకు జిల్లా పోలీసు కమిషనరేట్ లో సీపీకి పూల బొకేను అందించి, మర్యాద పూర్వకంగా కలిసి, దర్గాలో నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీ, సభ్యులు ఆయూబ్ ఖాన్, మూసా తదితరులు సీపీని కలిసిన వారిలో ఉన్నారు.




## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి నటరాజ నందీశ్వర అవార్డు

**జనసైన్యం సిటి**

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొని విజయం సాధించే దిశగా ప్రోత్సాహం అందించాలని తద్వారా వారికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని మరియు వివిధ స్థాయిలలో ఉత్తమమైన అవార్డులు వస్తాయని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ అవార్డ్ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కళలపట్ల నైపుణ్యం చాలా అవసరమని చెప్పారు. ఒత్తిడి నుండి ఉపశమనం లభించడమే కాకుండా తరగతి గదిలో బోధిస్తున్నటువంటి విషయాలను చాలా సులభంగా నేర్చుకోగలుగుతారని వారు చెప్పారు. సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు వస్తుందని వారు చెప్పారు.

విద్యాసంస్థలో విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరుగుతున్నదని మరియు వివిధ స్థాయిలో నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరై విజయాలను సాధిస్తున్నారని మరియు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు చెప్పారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో హైదరాబాద్కు చెందినటువంటి ప్రముఖ సాంస్కృతిక సంస్థ అయిన నృత్యమాల నాట్య కళ వెల్ఫేర్ సొసైటీ వారు రవీంద్రభారతిలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో పాఠశాలలకు చెందినటువంటి జె.అదిత్రి రావు, 3వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి నందీశ్వర అవార్డును గెలుచుకోవడం




చాలా గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఁ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించిన వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్

**జనసైన్యం సిటి**




వాసంతి చారిటబుల్ ట్రస్ట్ ఎస్ వెంకట రామారావు రావు ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ వారి ద్వారా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని దాచారం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన గత సంవత్సరం 2025--26 పదవతరగతి లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన ముగ్గురికి విద్యార్థులకు ఒక లక్ష రూపాయలు(100000) ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి 50.000 వేల రూపాయల బహుమతి .రెండవ స్థానం 30.000 రూపాయలు.మూడవ స్థానం పొందిన విద్యార్థికి గాను 20.000 రూపాయలను అందించిన వాసంతి చారిటబుల్ ట్రస్ట్ .ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు మాట్లాడుతూ వారి అమ్మ గారి జన్మదినం సందర్భంగా వాసంతి దేవి చారిటబుల్ ట్రస్ట్ వెంకట రామారావు ఎడ్యుకేషనల్ స్కాలర్షిప్ ద్వారా స్వంత గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం తో మీరు పాఠశాలకు గత అయిదు సంవత్సరాలుగా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందివ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మీలాంటి వారు గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం చాలా మంచి ఆలోచనని మీకు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ ఉన్నామని అన్నారు... ప్రధానోపాధ్యాయులు రాణి మాట్లాడుతూ మీరు ఇచ్చినటువంటి ఆర్థిక సహాయం వలన పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు

వాసంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు భరత రావు శరత్ రావు మాట్లాడుతూ మా తాతయ్య వెంకట రామారావు ఉపాధ్యాయులు గా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు మరియు మా తల్లి గారైన వాసంతి దేవి గారి స్వంత గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం తో నేను మా తమ్ముడు ఇద్దరం కలసి గత అయిదు సంవ్సరాల నుంచి ఎడ్యుకేషన్ స్కాలర్షిప్ ఇవ్వడం జరుగుతుంది అని ఈ సంవత్సరం పాస్ అయి మొదటి స్థానంలో వచ్చిన బర్ల హర్షిత 50.వేల రూపాయలు అలాగే ద్వితీయ స్థానంలో గజ్జల జస్వంత్ కు 30.వేల రూపాయలు.తృతీయ స్థానం వచ్చిన మారవేణి అక్షిత కు20 వేల రూపాయలు కలసి ముగ్గురికి గాను ఒక లక్ష(100000) రూపాయలు.అమ్మ వాసంతి దేవి జయంతి నీ పురస్కరించుకుని కుమారులైన మేము భారత్ రావు.శరత్ రావు మరియు మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది అని అన్నారు.విద్యార్థులు ఇట్టి నగదు ను విద్యకు ఉపయోగించుకుని బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో ఎదిగి మన గ్రామానికి ఏదో చెయ్యాలనే సదుద్దేశం ఉంచుకుని మీరు కొంత మంది కి సహాయం అందించాలని కోరుకుంటూ మీకు వచ్చే సంవత్సరానికి కూడా ఇంతకు మించి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని అందుకు మీరు చెయ్యవలసింది ఒక్కటే చదువు కూని రాష్ట్రంలో మంచి స్థాయిలో మీరు రావాలని కోరుకుంటూ ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ వాసంతి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు...ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాణి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ముత్యాలు, సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు ఉప సర్పంచ్ అనిత, వార్డు సభ్యులు వారి బంధువులు కమలాకర్ రావు మరియు ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి. దావీదు, శ్రీను, ఆనంద్, శ్రీనివాస్ ,సంజీవ్, సురేష్ శ్రావణ్. ఉస్మానియా విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సెమినార్‌లో ప్రతిభ కనబరిచిన పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న

**జనసైన్యం సిటి**



అంతర్జాతీయ ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సెమినార్లో పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్ అట్లా స్వప్న విశిష్ట ప్రతిభ కనబరిచారు.ఇన్నర్ పీస్ ఏ సైకలాజికల్ అండ్ స్పిరిచువల్ పర్స్పెక్టివ్ అనే అంశంపై నిర్వహించిన ఈ జాతీయ సెమినార్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పరిశోధకులు, సైకాలజిస్టులు, మానసిక ఆరోగ్య నిపుణులు, ఆధ్యాత్మికవేత్తలు మరియు విద్యావేత్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అట్లా స్వప్న తన పరిశోధన అంశమైన రాజయోగ ధ్యానం ద్వారా మానసిక శ్రేయస్సు మరియు అంతరంగిక ప్రశాంతతపై సమర్పించిన పరిశోధనా భావనలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆమె చేసిన శాస్త్రీయ విశ్లేషణకు పలువురు నిపుణులు ప్రశంసలు తెలిపారు.

అట్లా స్వప్న ప్రతిభను అభినందిస్తూ రాజయోగి రాజీవ్ గుప్త, స్పార్క్ జాతీయ కోఆర్డినేటర్ శ్రీకాంత్ భాయ్ జీ, రాష్ట్ర కోఆర్డినేటర్ బ్రహ్మకుమారి సుమలత మరియు ఇతర బ్రహ్మకుమారీస్ ప్రముఖులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేశంలోని పలువురు సైకాలజిస్టులు, మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్, పరిశోధకులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మికత మరియు మానసిక ఆరోగ్యం మధ్య ఉన్న సంబంధంపై విస్తృతంగా చర్చించారు.




## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది



**జనసైన్యం సిటి**

ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, ఇందులో లభించే సంతృప్తి వెలకట్టలేమని, జనగామ బాలాజీ నగర్ నివాసి హన్మంతాపూర్ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ దూడల రమేశ్ అన్నారు. ఆయన ఈ జూన్ నెల ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం గ్లోరి ఫంక్షన్ హాల్ లో జరిగిన అభినందన సభలో రమేశ్ మాట్లాడుతూ ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తి లో లభించే సంతృప్తి వెలకట్టలేమని అన్నారు. 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగి నర్మేట మండలం హన్మంతాపూర్ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా స్నేహితులు , బంధుమిత్రులు, పాఠశాల సిబ్బంది పక్షాన జనగామలో ఏర్పాటు చేసిన వీడ్కోలు అభినందన సభలో రమేశ్ - శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ పి. విద్యావతి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో రమేశ్ మాట్లాడుతూ తనను అభినందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.1991 మార్చి 19 న సోమరాజుపల్లి ప్రాథమిక పాఠశాల తో మొదలైన తన ఉద్యోగ ప్రస్థానం జడ్ పి పి ఎస్ వనపర్తి, యు పి పి ఎస్ చౌడారం, ఎం పి పి ఎస్ వెంకీర్యాల లో పని చేసి, పదోన్నతి పొంది ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ హన్మంతాపూర్ లో ఉద్యోగ విరమణ చేస్తున్న రమేశ్ అన్ని చోట్ల విద్యార్థులు, తల్లి దండ్రుల అభిమానం చూరగొన్నారని ఆయనను సన్మానించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, గ్రామస్థులు అభిమానులు కొనియాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి ఎం. ఆయిలయ్య మాట్లాడుతూ పిల్లల పురోభివృద్ధి ఉపాధ్యాయుని లక్ష్యం అనే రీతిలో రమేశ్ పని చేసిన రమేశ్ తాను పని చేసిన ప్రతి చోట విద్యార్థుల మౌలిక వసతులు కల్పించడంలో కూడా విశేష రీతిలో కృషి చేసి ఆయా గ్రామస్తుల అభిమానం చూరగొన్న ఉత్తమ ఉపాధ్యాయుడని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బంధుమిత్రులు కుర్రెముల యాదగిరి, అంకుశావళి, ఆర్. విజయ కుమారు, దూడల రామ సత్తయ్య, బూడిద గోపి, కన్న పరశురాములు, దూసరి కీర్తన, బత్తిని చొక్కయ్య, వి. వివేకానంద, వి. రాజేంద్రప్రసాద్, గోనే యాదగిరి, ఇ. ప్రతాప్ రెడ్డి, విజయ, శ్వేత, జ్యోతి, భారతి, టి . రామచంద్రం, నల్లనాగుల రాజు, పండుగ రమేశ్, పబ్బ చంద్రశేఖర్, అల్లాడి ప్రభాకర్ రావు, నాగబండి రవీందర్, బోడిగే కృష్ణమూర్తి, సాగర్, రాజా సంపత్ గౌడ్, గూడ రాజాబోస్, దూపటి సోమయ్య తదితరులు ప్రసంగించారు. వీరితోపాటు పాల్గొన్న అభిమానులు శ్రేయోభిలాషులు అనేకమంది రమేశ్ - శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు.

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.




**జనసైన్యం సిటి**

దేశవ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, ఆత్మహత్య చేసుకున్న 20 మంది విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, నీట్ పేపర్ లీక్ కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో లోక్ భవన్ ముట్టడి కార్యక్రమానికి ూఖీ× పిలుపునిచ్చింది.తెలంగాణలో బీజేపీ అసమర్థ పాలనపై నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై, చనిపోయిన విద్యార్థుల ఆత్మహత్యలపై కనీసం మాట్లాడకుండా, బీజేపీ అసమర్థ పాలనపై పోరాడుతున్న ూఖీ× నాయకులను అర్ధ రాత్రి అక్రమంగా అరెస్టు చేయించారని బీజేపీ నీ ప్రశ్నిస్తుంటే, బీజేపీ వైఫల్యం పై పోరాడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని SFI రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రజినీకాంత్, టి. నాగరాజులు ప్రశ్నించారు.ూఖీ× రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. అశోక్ రెడ్డి, కె. శంకర్, జి. శ్రీకాంత్, ప్రవీణ్ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం, కరీంనగర్, మహబాద్, హన్మకొండ, కొత్తగూడెం, నల్గొండ, సంగారెడ్డి, రంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, మంచిర్యాల, భువనగిరి, భూపాలపల్లి, ములుగు, సిరిసిల్ల జిల్లాలలో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేశారు.పోలీసుల నిర్బంధాన్ని సైతం ఛేదించి ఛలో లోక్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లోక్ భవన్ దగ్గర జరిగిన ముట్టడి కార్యక్రమంలో ఆలిండియా సహాయ కార్యదర్శి ఎం. డి అతిక్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షులు రజినీకాంత్ మాట్లాడుతూ దేశంలో నీట్ పేపర్ లీక్ అయ్యి విద్యార్థులు చదువులు లక్షలాది రూపాయలు డబ్బులు సమయం వృధా చేసుకున్నారని, 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోయారని, కానీ కనీసం బాధ్యత లేకుండా కేంద్ర విద్యాశాఖ మంత్రి వ్యవహరిస్తున్నారని తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.జదీూజ వాల్యువేషన్ లో అవకతవకలు , ఇతర ప్రవేశ పరీక్షలు లీక్ అయిన కూడా బీజేపీ ప్రభుత్వం స్పందించటం లేదన్నారు. పరీక్ష పే, మన్ కీ బాత్ పేరుతో మాట్లాడే ప్రధాని మోదీ ఈ లీక్ లపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. చీజుజు పరీక్ష పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ తక్షణమే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొనసాగింపు కా ర్య క్ర మా ల ను రూపొందిస్తామన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ దిష్టి బొమ్మలను దగ్ధానికి పిలుపునిస్తున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టు చేసిన నాయకులను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సభ్యులు మహేందర్ , ఆనగంటి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జావేద్ , టి పి ఎల్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్ము విజయ్ పరామర్శించారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపట్టాలని అన్నారు.




ఈ ముట్టడి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేంద్రకం సభ్యురాలు ఎం మమత రాష్ట్ర ఉపాధ్యక్షులు డి కిరణ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కార్తీక్, అవినాష్, అరవింద్ మరియు రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, తరంగ్, నాగేందర్, అరుణ్, సుబ్బు, సాయి, శ్యామ్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గారు మా రైలు బుకింగ్ బాధలు పట్టించుకోండి




కరీంనగర్ లోని రైల్వే బుకింగ్ కౌంటర్ వేళలు మార్పుతో ప్రజలు ఇబ్బంది పడుతున్న కేంద్రం హోం శాఖ మంత్రి బండి సంజయ్ పట్టించుకోవట్లేదు అని నగరంలోని అనేకమంది ప్రజలు వాపోతున్నారు రైల్వే బుకింగ్ కోసం రైల్వే బుకింగ్ సెంటర్ కి వెళితే ఎప్పుడు తాళం వేసి ఉంటుందని వేళలు మార్పుతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నప్పటికీ రైల్వే బుకింగ్ కౌంటర్ ను ఎప్పుడు తెరుచుండే కౌంటరు ఈ మధ్యకాలంలో వేళలు మార్పుతో మూసి ఉంటుందని కావున మళ్లీ పాత వేళలో కొనసాగించాలని కరీంనగర్ ప్రజలు కోరుతున్నారు.




## ప్రీ ప్రైమరీ తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలక బృందం




స్థానిక సిరిసిల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూనగర్ ను ప్రీ -ప్రైమరీ తరగతుల రాష్ట్రప్రత్యేక పరిశీలనాధికారి ఉష మేడం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులతో ముచ్చటించి ఆనందం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ గుర్తింపు పొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాసాల హరిప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ పద్మజా మేడం, మండల విద్యాధికారి దూసరఘుపతి గారు, ఉపాధ్యాయులు నందిని,లావణ్య,కరుణ,రూప తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు ఇంటింటి ప్రత్యేక నమోదు



**జనసైన్యం సిటి**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా రామగుండం నియోజకవర్గంలోని 39వ డివిజన్ పరిధిలో సోమవారం ఇంటింటి నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 119, 120, 121 పోలింగ్ కేంద్రాల పరిధిలో అర్హులైన ఓటర్ల వివరాలను సేకరించి నమోదు చేశారు.ఈ సందర్భంగా ఓటర్లను వారి నివాసాలకు వెళ్లి కలుసుకుని వివరాలను నమోదు పత్రాల్లో నమోదు చేసి, వాటి ప్రతులను వారికి అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక సవరణ ప్రక్రియ ఇన్‌చార్జి సుతారి లక్ష్మణ్ బాబు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్, 39వ డివిజన్ కార్పొరేటర్ తిప్పారపు మానస శరత్, డివిజన్ ఇన్‌చార్జి యాకూబ్ పాషా, బూత్ స్థాయి అధికారి మిట్ట తిరుపతి, కలవల అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హత ఉన్న ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా అధికారులు కోరే వివరాలను పూర్తి స్థాయిలో అందించి సహకరించాలని సూచించారు. నమోదు ప్రక్రియ పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఓటర్ల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే స్థానిక ప్రజాప్రతినిధులు లేదా కాంగ్రెస్ నాయకులను సంప్రదించాలని సూచించారు. ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడం ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమని, ఈ ప్రక్రియను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి




ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా.. అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.
ప్రజావాణి కి మొత్తం 225 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 102, కరీంనగర్ నగరపాలికకు 62 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులు, ప్రజావాణి దరఖాస్తులను ఆరోహణ క్రమంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
జిల్లాలోని హాస్టళ్ల లో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ల వివరాలు, విద్యార్థుల సంఖ్య, గతంలో ప్లాంట్లను మరమ్మత్తు చేసిన ఏజెన్సీల వివరాలతో గూగుల్ షీట్ లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలి**

సమాజ సేవ, ఆపదలో ఉన్నవారికి సాయం అందించేందుకు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే మన జిల్లా సభ్యత్వ నమోదులో ముందు ఉండేలా ఉద్యోగులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.

# 100 శాతం పల్స్ పోలియో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**జనసైన్యం సిటి**

ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసి, నూరు శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, చుక్కలు తప్పిపోయిన వారిని రెండు రోజుల్లో గుర్తించి చుక్కల మందు వేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు.

చిగురు మామిడి మండల కేంద్రంలో ఐదేళ్ల లోపు వయసు గల పిల్లలు ఉన్న ఓ ఇంటిని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియోలో పోలియో చుక్కలు వేయించారా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ, ఏఎన్ఎంలతో పల్స్ పోలియో గురించి ఆరా తీశారు. గ్రామంలో ఐదేళ్ల లోపు ఉన్న పిల్లల సంఖ్య, పోలియో చుక్కలు వేసుకున్న వారి శాతం తదితర వివరాలు అడిగారు. సోమ, మంగళవారాల్లో ప్రతి ఇంటిని సందర్శించి పోలియో చుక్కలు వేయని పిల్లలను గుర్తించాలని, వారికి తప్పక చుక్కల మందు వేయాలని ఆదేశించారు. నూరు శాతం ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కల మందు వేసి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చుక్కల మందు తీసుకొని వారు ఒక్కరు కూడా ఉండరాదని అన్నారు. వేరే ప్రాంతాలకు ఎవరైనా వెళ్ళినట్లయితే అక్కడ పోలియో చుక్కలు వేసుకున్నారో లేదో కనుక్కోవాలని తెలిపారు.

**ఎస్ఐఆర్ వేగవంతంగా పూర్తి చేయాలి..**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎస్.ఐ.ఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి తప్పిదాలూ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎంతమంది ఓటర్లను మ్యాపింగ్ చేశారని, ఆన్లైన్ ప్రక్రియ ఎలా సాగుతోందని ఆరా తీశారు. ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు తగిన అవగాహన కల్పిస్తూ ముందుకు సాగితే ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఓటర్లతోనూ మాట్లాడారు. ఓటర్లు బి ఎల్ ఓ కు సహకరించాలని కోరారు. సూపర్వైజర్లు, బి ఎల్ వో లు సమన్వయంతో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

కలెక్టర్ వెంట సర్పంచ్ భవాని, ఏఎన్ఎం లక్ష్మి, గ్రామ కార్యదర్శి రమేష్ తదితరులు ఉన్నారు.

# కరీంనగర్‌లో జాతీయ గణాంక దినోత్సవం ఘనంగా నిర్వహణ




కేంద్ర గణాంక శాఖ ఉప ప్రాంత కార్యాలయం, కరీంనగర్‌లో భారతీయ గణాంక శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ జయంతి సందర్భంగా లిజాతీయ గణాంక దినోత్సవం (National Statistics Day)లిను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ పి.సి. మహలనోబిస్ దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. భారతదేశంలో ఆధునిక గణాంక వ్యవస్థకు ఆయన పునాది వేసి, లిఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ISI)లిను స్థాపించడం ద్వారా గణాంక శాస్త్ర అభివృద్ధికి విశేష కృషి చేశారు. అలాగే, భారతదేశంలో నమూనా సర్వే (Sample Survey) విధానాన్ని ప్రవేశపెట్టి, ప్రణాళికల రూపకల్పన, విధాన నిర్ణయాల్లో గణాంకాల ప్రాధాన్యాన్ని పెంపొందించారు. ప్రతి సంవత్సరం జూన్ 29న ఆయన జయంతిని జాతీయ గణాంక దినోత్సవంగా నిర్వహిస్తూ, దేశాభివృద్ధిలో గణాంకాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర గణాంక శాఖ కరీంనగర్ ఉప ప్రాంత కార్యాలయ సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ గోవర్ధన్ శ్రీనివాసరావు, కొమ్మినేని సుధాకర్, వివిధ కళాశాలల గణాంక అధ్యాపకులు, గణాంక శాఖ అధికారులు, సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలను తగలబెట్టడం మానకపోతే పదేళ్లలో ఢిల్లీ దయనీయ స్థితి వస్తుంది



వడ్డేపల్లి మల్లేశం

పంట వ్యర్థాలను తగలబెట్టడం మానకపోతే పదేళ్లలో ఢిల్లీ దయనీయ స్థితి వస్తదని హెచ్చరిక. ఈ చర్య నేల ఆరోగ్యము, గాలి నాణ్యతకు ప్రమాదకరమని రైతులకు వ్యవసాయ వర్సిటీ వి సి జానయ్య విజ్ఞప్తి.

ఢిల్లీ పరిసర ప్రాంతాలలోని హిమాచల్ ప్రదేశ్ పంజాబ్ హర్యానా రాష్ట్రాలలోని రైతులు పండించిన వ్యర్థ పదార్థాలను కాల్చడం అలవాటు చేసుకున్న కారణంగా సుమారు గత పది సంవత్సరాలుగా ఢిల్లీ ప్రజలకు వాతావరణ కాలుష్యం ఏర్పడి శ్వాస ఇబ్బందులు తలెత్తి ప్రమాద ఘంటి కలు మోగిస్తున్న విషయం ప్రతి సంవత్సరం మనకు తెలుసు. గతంలో వ్యర్థాలను వెంటనే అదే అదే భూమిలో దున్ని కు ల్లబెట్టి ఎరువుగా మార్చి మరింత ఎక్కువ పలసాయం పొందే వాళ్ళు కానీ ఇటీవల వ్యర్థాలను కాల్చడం అనే దౌర్భాగ్యకరమైన పద్ధతి కారణంగా ఈ అలవాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు పాకింది అంటే శ్వాస ఇబ్బందులను వాతావరణ కాలుష్యాన్ని మనకు మనం కొనితెచ్చుకున్నట్టే అవుతుంది. ఈ విషయానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న వ్యర్థాల కాల్చివేత పైన స్పందించిన వ్యవసాయ వర్సిటీ వి సి జానయ్య గారు రైతులకు విజ్ఞప్తి చేస్తూ కాల్చివేత మానుకోవాలని, తిరిగి అదే భూమిలో దున్ని కుళ్ళిన తర్వాత పంట వేసుకోవడం ద్వారా మరింత ఫలసాయం పొందడానికి అవకాశం ఉంటుందని, ఈ దుర్మార్గపు అలవాటుకు ఎందుకు పాల్పడినారో అర్థం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేయడం ఈ అంశం మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఢిల్లీలో జరుగుతున్నటువంటి అనుభవాలు దేశం అందరికీ తెలిసిందే అక్కడి ప్రజలు ఎంత కష్టపడుతున్నారో బయటికి రావడానికి కూడా వీలు లేని దౌర్భాగ్య పరిస్థితుల్లో జీవిస్తూ ఉంటే ఆ ఫలితాలను చూసి కూడా మనం చేజేతుల దౌర్భాగ్య పరిస్థితులను అంటే మృత్యువును ఆహ్వానించడమే కదా!



తెలంగాణ రాష్ట్రంలో ఈ అలవాటు గత మూడు సంవత్సరాల క్రితం ప్రారంభమైనట్లు 2025- 26 యాసంగిలోనే రాష్ట్రవ్యాప్తంగా ఒక అంచనా ప్రకారం గా 17 లక్షల ఎకరాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టినట్లు తద్వారా ఎంతో కాలుష్యం ఏర్పడినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేయడం రైతులు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, బుద్ధి జీవులు ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నది. దీని కారణంగా నేల ఆరోగ్యము, గాలి నాణ్యత తీవ్రంగా దెబ్బ తినడంతో పాటు మరిన్ని నష్టాలను




చవిచూడవలసి వస్తుందని ఆందోళన వ్యక్తం చేయడం సీరియస్ నె స్సు అద్దం పడుతుంది.

### వ్యర్థాల కాల్చివేత కొన్ని గణాంకాలు

మొత్తం రాష్ట్రంలో 17 లక్షల ఎకరాల్లో పంట వ్యర్థాలను కాల్చగా అందులో 9 లక్షల ఎకరాల్లో వరికి సంబంధించి మిగతా 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న తదితర పంటలకు సంబంధించి ఉన్నట్లు నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, పెద్దపల్లి మొదటి ఐదు స్థానాల్లో విస్తృతంగా వ్యర్థాలను కాల్చివేయగా అతి తక్కువ కాల్చివేసిన జిల్లాలలో రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్నగర్ ఉన్నాయని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ దుర్మార్గపు అలవాటుకు అడ్డుకట్ట వేయకపోతే రాష్ట్రంలోని మిగతా జిల్లాలలోకి ఈ దురలవాటు పాకే అవకాశం ఉందని తద్వారా వాతావరణాన్ని కలుషితం చేజేతులా చేసుకోవడం వల్ల ఎన్నో దుష్పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రెండున్నర సెంటీమీటర్ల దిగువ ఉంటూ నేల ఆరోగ్యం, పంటలకు మేలు, అతి ఉత్పత్తికి తోడ్పడే సూక్ష్మజీవులు వ్యర్థాలను కాల్చి వేయడం వల్ల ఆహుతై పోతున్నాయని తద్వారా నేల నిస్సారం కావడంతో పాటు వాతావరణం భరించలేని స్థితిలోకి మారిపోతే మనుగడ ఎలా అని ఆయన ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. 1 టన్ను వరిగడ్డి కోయ్య లను కాల్చి వేయడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పోటాష్ భూమిలో ఉన్నటువంటి ఈ పోషకాలు గాలిలో కలిసిపోతాయని ఇది చేజేతులా చేసుకుంటున్న నష్టం కాదా అని ఆయన ప్రశ్నించారు .ఒక ఎకరం వరి విస్తీర్ణంలో వీటిని కాల్చినట్లయితే 13.5 కిలోల భాస్వరం 6.75 కిలోల పోటాష్ గాలిలో కలిసి తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతుందని ఇది వ్యవసాయ ఉత్పత్తులకు మానవ మనుగడకు పర్యావరణ పరిరక్షణకు తీవ్రవిఘా తం కలిగిస్తుందని రైతులు గుర్తించకపోతే ఎలా ?

### ఎ. జ. జానయ్య గారి కొన్ని సూచనలు:-

పంట వ్యర్థాలను కాల్చకుండా అదే నేలలోనే దున్ని కొంతకాలం కు ళ్ళనిచ్చినట్లయితే నేల సారం మరింత పెరిగి కాలుష్యం తగ్గే



అవకాశం ఉంటుందని పంటల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని సూచించారు. అంతేకాకుండా ఒక టన్ను పంట వ్యర్థాల కాల్చివేత వల్ల అతి ప్రమాదకరమైన 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్ 200 కిలోల బూడిద గాలిలోకి విడుదలవుతే వీటితో పాటు ఉష్ణోగ్రత పెరుగుదలకు కారణమైన మీథేన్ నైట్రోజన్ ఆక్సైడ్ విడుదలయితే ప్రస్తుతం అంతో ఇంతో పొల్యూషన్ ఇండెక్స్ లో భద్రంగా ఉన్న తెలంగాణ హైదరాబాద్ మహానగరం వచ్చే పదేళ్లలో ఢిల్లీలా మారే ప్రమాదం ఉంటుందని హెచ్చరించిన తీరు మన పాలకులకు, రైతులకు, వాహన వినియోగదారులకు, ప్రజలందరికీ కనువిప్పు కావాల్సిన అవసరం చాలా ఉన్నది.

వ్యవసాయ శాఖ అధికారులు ముఖ్యంగా గ్రామీణ వ్యవసాయ ప్రాంతాలలో రైతులతో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడం ద్వారా పంట వ్యర్థాల కాల్చివేతలోని నష్టాలను సులభ మార్గాలను పంటల ఉత్పత్తికి తోడ్పడే పద్ధతులను తెలియజేసి అవగాహన కలిగించడం ద్వారా ఎక్కడికక్కడ ఈ వ్యర్థాల కాల్చివేతను అడ్డుకోవాల్సిన అవసరం కూడా ఉన్నది. అంతేకాదు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేసే క్రమంలో ఈ దుర్మార్గపు అలవాటును రాష్ట్రంలో కొనసాగనివ్వకుండా అడ్డుకట్ట వేస్తేనే భవిష్యత్తు భరోసాగా ఉంటుంది.





## జెస్సికా అన్వికి జన్మదిన శుభాకాంక్షలు

## ధర్మారం గ్రామంలో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో వరద పాశం కార్యక్రమం



శంకరపట్నం జన సైన్యం

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం పరిధిలోని ధర్మారం గ్రామంలో సర్పంచ్ చింతిరెడ్డి పద్మ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో వరద పాశం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పశు సంపద వృద్ధి చెందాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని గ్రామదేవతలను ప్రత్యేక పూజలతో ప్రార్థించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.



జనసైన్యం సిటి

కరీంనగర్ నగరంలోని కార్ఖానా గడ్డసర్వే నెంబర్ 53లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని, భూమిని అక్రమమించడానికి ప్రయతిస్తున్న కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం రోజున ప్రజా వాణి లో ఫిర్యాదు చేశారు.సర్వే నెంబర్ 53లో ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించి ఫోర్జరీ ప్రోసీడింగ్ నెంబర్ దీ1 /635/06 ద్వారా 11, 14 గుంటల భూమినీ, కల్లేపల్లి బలరాజు అనే వ్యక్తి ఆక్రమించుకున్నారని ఆరోపించారు.అక్రమంగా ఆక్రమించిన ఈ స్థలాన్ని, డాక్యుమెంట్ నెంబర్ 5036/2021 ద్వారా కల్లేపల్లి కనకమ్మ నుంచి తనకు గిఫ్ట్ డీడ్ (బహుమతి) కింద వచ్చినట్లుగా సృష్టించి, బలరాజు తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని కార్పొరేటర్ వివరించారు. అంతేకాకుండా, ఆ స్థలం నుంచి సుమారు 779 గజాల స్థలాన్ని అక్రమంగా విక్రయించారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్తులను అక్రమార్కుల నుంచి కాపాడాలని, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమ లావాదేవీలకు పాల్పడిన కల్లేపల్లి బలరాజుపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని రక్షించాలని కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్ జిల్లా యంత్రాంగాన్ని కోరారు.

# కొండగట్టు 42వ గిరిప్రదక్షిణలో మొక్కలు నాటి, సీడ్ బాల్స్ విసిరిన భక్తులు



కొడిమ్యాల , జన సైన్యం న్యూస్.

జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం కొండ చుట్టూ నిర్వహించిన 42.వ గిరిప్రదక్షిణ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.గిరిప్రదక్షిణ ప్రారంభకులు పూజ్య గురువులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ ఆధ్వర్యంలో దిగువనున్న శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గిరిప్రదక్షిణను ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ తయారు చేసిన సీడ్ బాల్స్ (విత్తన బంతులు)తో పాటు రావి మొక్కను తీసుకువచ్చి పూజ్య గురువులు స్వయంగా మొక్కను నాటి, గిరి ప్రదక్షిణ భక్తులతో పాటు గురువు సీడ్ బాల్స్‌ను విసిరి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్--9 సభ్యులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని ప్రకృతిని అందించాలంటే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పూజ్య గురువులు సురేష్ ఆత్మారామ్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి, బత్తిని శ్రీనివాస్ గౌడ్. ఇజ్జగిరి శ్రీనివాస్, చెన్న దేవేందర్, పాక శ్రీనివాస్, గౌతమ్ విశిష్ట, కొండూరి సురేష్. సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాగా, 42వ కొండగట్టు గిరిప్రదక్షిణలో వివిధ గ్రామాల నుంచి సుమారు 20 వేల మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని గిరిప్రదక్షిణ నిర్వహించారు.

# పోతారం గ్రామంలో ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



జనసైన్యం సిటి

హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ మండలం పోతారం గ్రామంలో కొనసాగుతున్న SIR ఓటరు సవరణ ప్రక్రియను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా BLO లు, దీూాలతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. ప్రతి అర్హుడైన ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన పత్రాలతో ఫారాలను సకాలంలో సమర్పించాలని ప్రతి ఓటరు తప్పనిసరిగా ఒక కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను ఎన్యూమరేషన్ ఫారంతో పాటు సంబంధిత అధికారులకు సమర్పించాలని మంత్రి సూచించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఓటరు సవరణ ప్రక్రియ 2002లో జరిగింది.. మళ్ళీ ఇప్పుడు జరుగుతుంది అర్హత ఉన్న ఒక ఓటు కూడా మిస్ కావద్దని అనాడు ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ఉండేది..ఇప్పుడు బీజేపీ వ్యతిరేక ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తుంది..ఇప్పుడు అర్హత ఉన్న ఒక ఓటు కూడా తొలగిపోవద్దు అని గ్రామాల్లోకి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.ప్రతి ఇంటికి ఎశ్రీశీ లు వచ్చి ఒక్కొకరికి ఒక ఎన్యూమరేషన్ ఫారం ఇస్తారం మీరు రెండు ఫోటోలు రెడీ పెట్టుకోండి.2002 ,2025 ఓటరు జాబితా పరిశీలించి ఓటరు సవరణ ప్రక్రియ చేపడుతున్నారు.

అందులో లేని ఓట్లు తటస్థంగా పెడతారు.. తటస్థంగా పెట్టినంత మాత్రాన ఓట్లు తొలించినట్టు కాదు వారికి సరైన పత్రాలు చూపించాలి.హుస్నాబాద్ లో 2.5 లక్షల ఓట్లు ఉంటే 61 వేల ఓట్లు తటస్థంగా ఉన్నాయి.ఒక ఓటు కూడా మిస్ కావద్దు..జులై 31 వ తారీఖు డ్రాఫ్ట్ ఓటరు జాబితా రిలీజ్ చేస్తారు..మీకు ఏ ఇబ్బంది ఉన్న గ్రామ సర్పంచ్ లకు తెలియజేయండి..

# ఎస్సీ స్టడీ సర్కిల్ ను సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ చిత్రా మిశ్రా

**జనసైన్యం సిటి**

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఎస్సీ స్టడీ సర్కిల్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. UPSC (సివిల్స్)-2027కి సన్నద్ధమయ్యే ఎస్సీ అభ్యర్థులకు టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ద్వారా శిక్షణ అందించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే శిక్షణ కరపత్రాలను కలెక్టర్.. ఉన్నతాధికారులతో కలిసి ఆవిష్కరించారు.తమ కుటుంబ వార్షికాదాయం రూ.మూడు లక్షలు ఉన్న ఎస్సీ అభ్యర్థులు శిక్షణ కోసం వచ్చే నెల 12వ తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి జులై 17న ప్రవేశపరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణ కాలంలో భోజన వసతి కల్పించి స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు సోషల్ వెల్ఫేర్ ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ తిరుపతిరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

